# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

సంపుటి:01 | సంచిక:01 | మంగళవారం | అక్టోబర్ 14, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Kadapa, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana




భారీ వర్ష సూచన..అప్రమత్తంగా ఉండండి: తుని ఎమ్మెల్యే యనమల దివ్య

లోపలి పేజీలో



-ఉరుములు మెరువులతో ఉత్కంఠ...
-ఆపరేషన్ బుడమేరు అంతా తూచ్
-ప్రభుత్వ యంత్రాంగానికి తీరిక లేదా....
-పెద్ద మసనుషుల కోసం పునరాలోచిస్తుందా..
-తుఫాన్ హెచ్చరికలు హెచ్చరిస్తుంటే...
-నాడు తడిసిన ఇల్లు నేడు తడబాటు చెందుతుంటే...
-భారీ వరదలు వస్తే మళ్లీ నష్ట పోవాల్సిందే నా..
-బుడమేరు భయం పోయేదెన్నడు..
-పేదల జీవితాలు బుగ్గిపాలు కాకుండా చేసేదెన్నడు..
-బాబు గారిఆలోచన అమలయ్యేదెన్నడు...
-బడా బాబులు బాబుపై ఒత్తిడి తెస్తారా..
-ఇక బుడమేరు గండం వీడేదెన్నడు...?

# భయం.. భయం.. బుడమేరు భయం

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

ఒక ప్రమాదం ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపుతుంది. ఒకరి నిర్లక్ష్యం కావచ్చు లేదా ఇంకేదయిన కారణం కావచ్చు ఉహించని విపత్తు వల్ల జరిగిన నష్టం పునరావృతం కాకుండా చేయగలి గింది చేస్తేనే భావితరాల భవిష్యత్ బాగుంటుంది.పాలకుల నిర్లక్ష్యం వహిం చినా వహించక పోయినా ప్రకృతి ప్రకోపా నికి ఎవరైనా బలి కాక తప్పదు. అయితే ఈ ప్రకృతి ప్రకోపం ప్రతిసారి ఉంటుందా అంటే కాదని చెప్పాలి.కొన్ని విపత్కర పరిస్థితుల్లో ప్రకృతి ప్రళయం తట్టుకోలేము. ఆ ప్రకోపం లో ఎన్నో ప్రాణాలు పోగొట్టు కోక తప్పదు. ఇది జగమెరిగిన సత్యం. కానీ ప్రకృతిని కూడా తమ స్వార్థం కోసం పాడు చేసి నప్పుడు ఫలితం చాలా దారుణంగా ఉంటుంది. ఆ దారుణాన్ని పసిగట్టాలంటే కూడా ఉహించ లేము. అలాంటిదే బుడమేరు ప్రమాదం. గత ఇర వై సంవత్సరాల క్రితం బుడమేరు పొం గిం ది. భారీ నష్టం తెచ్చిపెట్టింది. ఆ తరువాత పాలకులు పెద్దగా పట్టించుకోలేదు. ఫలితంగా మళ్ళీ బుడమేరు ఉగ్ర రూపం దాల్చింది అందరిని బురదలో ముంచె త్తింది. ఎన్నో ప్రాణాలు బురద నీటిలో కొట్టుకుపోయాయి.ప్రభుత్వం స్పందిం చింది రాత్రి పగలు కష్ట పడ్డారు పోయిన ప్రాణాలు తీసుక రాలేక పోయినా ఉన్న ప్రాణాలకు ఊరట కల్పించారు.ఈ లోపు ప్రకృతి శాంతించింది బుడమేరు ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కల్లోలంలో దాదాపు 10రోజులు తిండి తిప్పలు సరిగా లేక పోయినా తప్పని పరిస్థితుల్లో తల్లడిల్లిన జనానికి తాత్కాలిక ఉపశమనం దొరి కింది. ప్రభుత్వం ఇందు కు గల కారణా లపై సమగ్ర అధ్యయనం చేసింది. దిద్దు బాటు చర్యలు చేపట్టాలని సూచనలు తీసు కుని దాదాపు మూడు వేలకు పైగా ఇల్లు ఎనబై నిర్మాణాలు ఆక్రమిత బుడమేరు లో ఉన్నాయని ఆపరేషన్ హైడ్రా లాగా ఆపరే షన్ బుడ మేరు చేపట్టాలని ప్రకటిం చారు. ఆలోపు అమ్మవారి ఉత్సవాలు ప్రారంభ మయ్యా యి ముగిశాయి.మళ్లీ ప్రకృతి హెచ్చరికలు మొదలయ్యాయి. ఆకాశం లో అలజడి బడ బడమనే భీకర శబ్దము లు వాతావరణ శాఖ సూచనలు ప్రభుత్వం ముందస్తు హెచ్చరికలు.ఇవన్నీ చూస్తున్న బుడమేరు లో మునిగిన భాదితుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి.ఒక సారి వచ్చిన విపత్తు రావచ్చును రాక పోవచ్చును. కానీ ఆ ప్రమాదం నుంచి తేరుకోక ముందే మళ్లీ వర్ష సూచనలు అల్పపీడనాలు అని సంకే తం వస్తుంటే ఆందోళన చెందుతున్నారు అక్కడి ప్రజలు అయితే ప్రకృతి విపత్తు కంటే మానవ విపత్తు ఇక్కడ ఎక్కువగా ఉందని చెప్పాలి. స్థలాలు కబ్జా,వాగు వంక లు నదీ పరివాహక ప్రాంతాల్లో సరస్సు లు ఇలా బడాబాబుల స్వార్థం కోసం ఆక్రమించి అక్రమ కట్టడాలు కట్టడంతో వరద ప్రవాహం కు దారి లేక పోవడంతో దాని పని అది చేసుకుంటూ పోతోంది.

మిగతా 2లో



-మురికివాడల్లో నుంచి మహనీయులు ఉన్నారే..
-మురికి వాడల్లో ఉంటే మురికి పనులు చేయాలని లేదే..

# మురికి .. ఏది మురికి .. ఎవరు మురికి

-ఈ మురికి మాటలకే ఆ పంతులు మండి పడ్డాడా
-మంచి మాటలు మాట్లాడాల్సిన సద్బ్రాహ్మణుడు సహనం కోల్పోయాడా...
-మురికి చేష్టలు చూసి మీసాలు మెలేసాడా...
-మురికి వాడలంటే శాపమేమి కాదే...
-మురికిలో కూడా మానవత్వం ఉంటుందే...
-ముష్టి పనులు చేస్తూ మురికి అని అంటించు కోవడం దేనికో..
-అదుపు చేయలేక అండగా ఉండేవారు కూడా మురికి వారేనా..
-మురికిని శుభ్రం చేయాల్సిన మురికి శాఖ కూడా ఇందులో ఉందా...
-వృత్తి ప్రవృత్తి ఒక్కటి అవ్వాలని లేదే...
-కౌతాలో ఇన్ని మురికి పనులు జరుగుతుంటే ...
-ఈ మేధావులు మౌనంగా ఉన్నారెందుకో...
-కళామాతల్లి కూడా మురికి అంటిస్తుంటే...
-కళ్ళున్న కళా కారులకు కారు చీకట్లు కమ్ము కున్నాయా...
-ఏమిటీ ఆ మురికి ఏల ఈ మురికి పనులు...

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

ఐక్యరాజ్య సమితి నిర్వచనం ప్రకారం పట్టణాలలోని కనీస అవసరాలు లేని నివాస ప్రాంతాలు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో మురికివాడల్లో నివసించే ప్రజల శాతం 1990 - 2005 మధ్య 47 నుండి 37 కు తగ్గింది. అయినా పెరుగుతున్న జనాభా దృష్ట్యా మురికివాడల్లో నివసించే ప్రజలు ఎక్కువ ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా బిలియన్ ప్రజలు మురికివాడల్లో నివసిస్తున్నారు.అయితే మురికి వాడల్లో నివసించే వారంతా మంచివారు కాదని చెప్పడానికి ఎవరూ కూడా మాట్లాడరు.

మిగతా 2లో

# భారీ వర్షాలు.. టీటీడీ కీలక నిర్ణయం

ప్రజాభూమిప్రతినిధి,తిరుమల:-

తిరుమల, తిరుపతికి భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అధికారు లందరూ అప్రమత్తంగా ఉండాలని టీటీడీ ఈఓ జె.శ్యామల రావు ఆదేశించారు. విపత్తు నిర్వహణ ప్రణాళికపై టీటీడీ అడిషనల్ ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి నేడు ఆయన అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ... 48 గంటల్లో తిరుపతిలో భారీ నుండి అతి భారీ వర్షా లు కురిసే అవకాశముందనే వాతావరణశాఖ ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో అధికారులందరూ విపత్తును ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని కోరారు. అలాగే 16వ తేదిన విఐపి దర్శనాలను నిలిపివే స్తునట్లు ప్రకటించారు.. భక్తులు వర్షాలను దృష్టిలో ఉంచుకుని తమ తిరుమల ప్రయాణాలు రూపొందించుకోవాలని కోరారు..2 021లో భారీ కొండ చరియలు విరిగి పడిన ఘటనతో టీటీడీ 700 పేజీల విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించిందన్నారు. ఈ ప్రణాళిక బాగుందనీ, మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందని అధికారు లకు సూచించారు. ఈఓ స్థాయిలో విపత్తుల నివారణ ఎగ్జిక్యూటివ్ కమిటీ, అడిషనల్ ఈఓ ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ సమన్వయ కమిటీ ఉందన్నారు. అగ్నిమాపక శాఖ, ఆరోగ్య శాఖ, విజిలెన్స్ విభాగం, ఇతర కీలకమైన శాఖల విభాగాధిపతులు,

మిగతా 2లో





# పరిపాలనలో చంద్రబాబు నాకు స్ఫూర్తి

-చంద్రబాబు అపార అనుభవం మాకు బలం
-ఆయన అనుభవాన్ని వినియోగిం చాలి.. లేదంటే తప్పు చేసినట్టే
-ఓజీ అంటే మోదీజీ గుర్తుకు వచ్చేది
-ఆయనతో మంచి రిలేషన్స్ ఉన్నాయి
-పల్లెల్లో వెలుగులు నింపాలి..సమష్టి కృషితోనే సత్ఫలితాలు
-ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
-కృష్ణా జిల్లా కంకిపాడులో పల్లెపండుగ ప్రారంభం
-4,500 కోట్లతో ఉపాధి పనుల ప్రారంభోత్సవం

2

# ఉద్యోగ కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



-అందుకు అనుగుణంగా పారిశ్రామిక పాలసీలు
-స్పీడ్ ఆఫ్ డూయింట్ బిజినెస్ నినాదాన్ని ఆవిష్కరించేలా కొత్త పాలసీలు
-అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్
-ఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మహిళా వ్యాపారవేత్తలకు అదనంగా 5 శాతం ఇన్సెంటివ్
-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
-సచివాలయంలో ఇండస్ట్రియల్ డవల్మెంట్, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ డ్రాఫ్ట్ పాలసీలపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష..
-వచ్చే క్యాబినెట్ ముందుకు కొత్త పాలసీలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఉద్యోగ కల్పనే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అందుకు అనుగుణంగా పారిశ్రామిక పాలసీలు ఉండాలని ఆయన అభిప్రాయ పడ్డారు. పారిశ్రామిక వేత్తలను, పెట్టుబడుదా రులను ఆకర్షించి.... స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు మార్గం సుగమం చేసేలా నూతన పాలసీలు ఉండాలని చంద్రబాబు అన్నారు. సచివాలయంలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ డ్రాఫ్ట్ పాలసీలపై అధికారు లతో ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు.

మిగతా 2లో




# తమ్మినేని కుటుంబాన్ని కాదంటే..

ప్రజాభూమి ప్రతినిధి,శ్రీకాకుళం ఆముదాలవలస నియోజకవర్గం పై ప్రత్యేక ఫోకస్ పెట్టిన అధిష్టానం నియోజకవర్గ ఇన్చార్జిని మార్పు చేస్తే తమ్మినేని వారసుడిగా ఉన్న చిరంజీవి నాగ్ (నాని), కోడలు

2లో

మాధురికి అవకాశం ఇస్తారా..?లేక తమ్మినేని మదిలో ఆప్పుడు గా ఉన్న బొడ్డేపల్లి రమేష్ కుమార్ కి అవకాశం ఇస్తారా..!? లేక జగన్ మదిలో ఇంకెవరైనా ఉన్నారా అన్నదే ఇప్పుడే అంతా చర్చ.



-బొడ్డేపల్లి అయితేనే ఆ నియోజక వరానికి సరైనోడు
-తమ్మినేని కి పార్లమెంటరీ పరిశీలకుల బాధ్యతలు

ప్రజాభూమి

## భారీ వర్షాలు.. టీటీడీ కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..తమ సిబ్బందితో డిజాస్టర్ మేనేజ్మెంట్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కొండ చరియలపై ప్రత్యేక నిఘా ఉంచాలనీ, ఘాట్ రోడ్లలో ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ శాఖ విద్యుత్తు అంతరాయ పరిస్థితిల్లో జనరేటర్లు నడపడానికి ముందస్తు జాగ్రత్తగా తగినంత డీజిల్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఐటీ విభాగం భక్తులకు వసతి, దర్శనం, ప్రసాదాల కార్యాకలాపాలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే చర్యల్లో భాగంగా వైద్య శాఖ అంబులెన్సులను అందుబాటులో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంజనీరింగ్ విభాగం డ్యామ్ గేట్లను పర్యవేక్షించాలనీ, ఘాట్ రోడ్డులలో జేసీబీ, ట్రక్కులు, ట్రాక్టర్లు తగిన సిబ్బందిని సంసిద్ధంగా ఉంచుకుని సమాయత్తంగా ఉండాలని చెప్పారు. ట్రాఫిక్ పోలీసులు ఇంజినీరింగ్ సిబ్బందితో సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు. ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైతే అగ్ని మాపక సిబ్బంది వేగంగా స్పందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ప్రజా సంబంధాల విభాగం వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఎస్వీబీసీ, మీడియా, టీటీడీ సోషియల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ భక్తులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈఓలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, సిఈ సత్య నారాయణ, ఇతర విభాగాధిపతులు, జిల్లా పోలీసు , రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తమ్మినేని కుటుంబాన్ని కాదంటే..

ప్రజాభూమి ప్రతినిధి,శ్రీకాకుళం

ఆముదాలవలస నియోజకవర్గం పై ప్రత్యేక ఫోకస్ పెట్టిన అధిష్టానం నియోజకవర్గ ఇన్చార్జిని మార్పు చేస్తే తమ్మినేని వారసుడిగా ఉన్న చిరంజీవి నాగ్ (నాని), కోడలు మాధురికి అవకాశం ఇస్తారా..? లేక తమ్మినేని మదిలో అప్పుడు గా ఉన్న బొడ్డేపల్లి రమేష్ కుమార్ కి అవకాశం ఇస్తారా..!? లేక జగన్ మదిలో ఇంకెవ రైనా ఉన్నారా అన్నదే ఇప్పుడే అంతా చర్చ. అక్కడ పార్టీ అధ్యక్షుడు జగన్మో హన్ రెడ్డి ఇక్కడ జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణ దాస్ స్థానిక నేతగా తమ్మినేని కి ఇష్టపడే ఆ నేత ఎవరో మరి ఎవరి మదిలో ఏమన్నా కూన రవి కుమా ర్ ను ఎదుర్కొనే దమ్మున్న నాయకుడు ఎవరన్నదే ఇప్పుడు ముఖ్యమని కార్యక ర్తల నోట మాట బొడ్డే పల్లి రమేష్ కుమా ర్ కలిసి వచ్చే అంశాలు..రమేష్ కుమార్ విద్యార్థి దశ నుండే నుండే నాయకత్వ లక్షణాలు ఉండటం ఎన్ని కష్టాలు వచ్చిన ఏ పదవి లేకపోయినా కాంగ్రెస్ పార్టీ లో దివంగత నేత రాజశేఖర్ రెడ్డి వెంట ఉండటం, ప్రతిపక్షంలో ప్రతి అంశం లోనూ అవగాహనతో అప్పట్లో పాలక పక్షాన్ని నిలదీసే గుణం ఉండటం, ఎన్ని అవకాశాలును అప్పటి పాలక పక్షం ఆశ చూపినా... నమ్మిన సిద్ధాంతాలు, పార్టీ కార్యకర్తలు కు కష్టం వస్తే నేను ఉన్న అనే గుణం బొడ్డేపల్లి రమేష్ కుమార్ నైజం.సువ్వారి గాంధీ, చింతాడ రవికుమార్, కోట బ్రదర్స్ అసమ్మతి గళం వినిపించినప్పటికీ బొడ్డేపల్లి రమేష్ కుమార్ తమ్మినేని వెంటే ఉండడం. ఆయన కలిసొచ్చే విషయం గానే చెప్పవచ్చు. దివంగత రాజశేఖర్ రెడ్డి ప్రతి పక్షంలో ఉన్న సమయంలో బొడ్డేపల్లి రమేష్ కుమార్ 60 రోజుల పాటు జైలు జీవితం ఆముదాలవలస రైల్వే ఫుట్ వేరే బ్రిడ్జి పోరాటంలో తమ్మినేని తో పాటు ముందుండి నడి పించి రైల్వే శాఖ బెదిరింపులకి లొంగక చివరకు కేసులు బాణయించినా... కోర్టు ల్లో కేసులు ఎదుర్కొన్న దమ్మున్న నాయకుడు గా కార్యకర్తలలో మంచి పేరు. ఇటు బొడ్డేపల్లి కుటుంబంతోపాటు అటు స్వతంత్ర సమరయోధులు జననాయక్ డా. చౌదరి సత్యనారాయణ కుటుంబానికి చెందిన వ్యక్తి గా బొడ్డేపల్లి రమేష్ కుమార్ కి మంచి పేరుంది. అన్నింటికంటే ముఖ్య మైనది ఇప్పుడు ఉన్నటువంటి పాలక పక్ష ఆముదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ తో పోరాటం చేయాలంటే మిగతా వాళ్ల కంటే బొడ్డేపల్లి రమేష్ కుమార్ పోరాటం చేయడంలో ముందుంటారు అన్నది కార్యకర్తల్లో బలమైన నమ్మకం గా భావిస్తున్నారు కేడర్. తమ్మినేని సీతారాం కుటుంబానికి ఇస్తే తాము అంతా వెనకే ఉంటాం లేదంటే బొడ్డేపల్లి రమేష్ కుమార్ కి ఇస్తే మరింత కష్టపడతాం అంటున్న క్రింది స్థాయి కేడర్ వైసీపీ మళ్ళీ పాగా వేసింది అంటే ఆముదాలవలస నియోజకవర్గంలో మళ్లీ వెనుతిరిగి చూడకూడదు అన్నదే కిందిస్థాయి క్యాడర్లో గట్టి పట్టుదల గా కనిపిస్తుంది శ్రీకాకుళం జిల్లాలో ప్రధానంగా ఎప్పు దూ.. చర్చికొచ్చే నియోజక వర్గాలు .

ఆముదాలవలస, టెక్కలి నియోజక వర్గాలు . ప్రధానంగా ఈ నియోజకవర్గాల్లో రాష్ట్రం లోనే ఉన్న అగ్ర నేతలు .అటు పాలక పక్షంలోనూ, ప్రతిపక్షంలోనూ ఉంటూ వస్తుంటారు అందుకే ఈ నియోజకవర్గాలు ఎప్పుడూ చర్చినియాంసమే. అయితే ఇప్పుడు ఆముదాలవలస నియోజకవర్గమే ప్రధా నంగా చర్చ జరుగుతుంది ఎందుకంటే ఆ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఇన్చా ర్జిగా ఉన్న తమ్మినేని కి పార్లమెంటు పరిశీలకులుగా బాధ్యతలు అప్పజెప్పడంతో ఇప్పుడు ఆ నియోజకవర్గ అభ్యర్థి ఎవర న్నదే ప్రధానంగా చర్చ జరుగుతుంది. ఆముదాలవలస నియోజకవర్గం వైయ స్సార్ పార్టీ ఇన్చార్జి బాధ్యతలు తమ్మినేని కుటుంబానికి తెచ్చుకుంటారా లేదా ఆయ నకి నమ్మకంగా ఉన్న వారికి అవకాశం ఇస్తారా...అన్నదే ఇప్పుడు నియోజకవర్గం అంతా కాదు కాదు.. జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశగా మారింది. ... ఆముదాలవలసలో తమ్మినే నికి వారసులుఆధిపత్యంతో! కేడర్లో నిర్లిప్తత, బొడ్డేపల్లి సత్యవతిమరియు ఆమె వారసు లు ప్రభావితం చూపకపోవటం, కాంగ్రెస్ ను వీడకపోవటం, అదే బొడ్డేపల్లి కుటుం బం నుంచి మునిసిపల్ అభ్యర్థిగా వైసీపీ నుండి కౌన్సిలర్గ పక్ష నాయుకులుగా వ్యవహరించిన బొడ్డేపల్లి రమేష్ కుమార్ రాజకీయ ఎదుగుదలకి మునిసిపల్ ఎన్నికలుజరగకపోవటం ఆయన రాజకీ య ఎదుగుదలకు ఒక ప్రతిభంధకమే..! బొడ్డేపల్లి రమేష్ కుమార్ కు పార్టీ పదవి కానీ, ప్రోటోకాల్ పదవి కానీ ఇవ్వక పోయినప్పటికీ ఆయన తమ్మినేని వెంటే ఉంటూ ఆయనకి నమ్మకస్తుడిగా ఉండడం రమేష్ కుమార్ నిబద్ధతకు నిదర్శనం. తమ్మినేని వెంటే ఉండడం, అసమ్మతి గళం ఇప్పటివరకు వినిపించకపోవడం ఆయనకు కలిసిచ్చే అంశం గానే చెప్పొచ్చు. ఆముదాలవలస రూరల్, ఆముదాలవలసమునిసిపాలిటీ , బూర్జ, సరుబుజ్జిలి, పొందూరు మండలంలో ఒక ఏకభిప్రాయం వచ్చినట్టు. బొడ్డేపల్లి కుటుంబం నుండి. ఒక వ్యక్తితో వైసీపీ... రాజకీయ ప్రస్థానం కొనసాగించే ఆలో చన ఐతే చేస్తున్నట్లు . కార్యకర్తల్లో చర్చ జరుగుతుంది. బొడ్డేపల్లి కుటుంబంలో పెద్ద లు కూడా సత్యవతితో సంప్రదిం పులు చేసినట్టు భోగట్ట.. మళ్ళీ రాజగోపాలరావు. వెంకటబాబు.

పైడి శ్రీరామ మూర్తి. చిట్టి బాబు. సత్యవతిల రాజకీయ హవాని మళ్ళీ కొనసాగించాలి. ఐకమ త్యం మహా బలంగా, ఒక " నిర్ణయం అక్కులపేటలో అంకు రార్పణ జరిగిందని.. మరికొందరు బొడ్డేపల్లి అభిమా నులు సూచనలుకి అంగీకారం తెలిపినట్టు భోగట్ట. పూర్వపు రాజకీయాలలో ఇక్కడ "చిన ఏటి" ప్రాంత నాయకులు ని ఎదుర్కో వాలంటే, నా వరకు ఎంపీ గా పరవా లేదు కానీ అసెంబ్లీ పరంగా తమ్మినేనిని ఎదుర్కోవడం కష్టం అని ఆ నాడు దివంగత రాజగోపాలరావు ఆలోచించి పైడి శ్రీరామమూర్తి ని ఆముదాలవలస లో పోటీ చేయించి, విజయం సాధించినట్లు.....ఇప్పుడు తమ్మినేని కూడా దూరంగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటే కార్యకర్తలు అందరూ సంతోషం గా ఉంటారన్నది సీనియర్స్ సైతం చర్చించికుంటున్నారు. ఆ దిశలోనే శ్రీకాకుళం పార్లమెంట్ పరిశీలకులుగా వెళ్లిన తమ్మినేని ఆముదాలవలస నియోజకవర్గం వైసీపీ కొత్త ఇంచార్జ్ గా బొడ్డేపల్లి రమేష్ కుమార్ ని నియమించే అలోచన ఐతే జరుగుతుంది అన్నది కేడర్ లో వినిపిస్తున్న మాట. మొన్న ఎలక్షన్ వర కు సువ్వారి గాంధీ పేరు వినిపించినప్పటికీ గాంధీ మొన్న జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిలవ డంతో... తమ్మినేని తర్వాత అంత సత్తా ఉన్న నాయకుడు ఎవరన్నది ఇప్పుడు అందరి ఆలోచన. తమ్మినేని చిరంజీవి నాగ్ (నాని) లేదా కోడలు మాధురి కాకపోతే అందుకు తర్వాత వరుసలో ఉన్నవారు బొడ్డేపల్లి రమేష్ కుమార్, చింతాడ రవికుమార్ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నప్పటికీ తెర వెనుక సెకండ్ క్యాడర్ స్థాయి నేతలు పావులు కదుపుతున్నట్లుగా సమాచారం.

అయితే ఎవరు ఎన్ని పావులు కదిపినా స్థానికంగా ఉన్న తమ్మినేని మదిలో ఎవరున్నారు అన్నది ఇప్పుడు అంతా ఉత్కంఠ. శ్రీకాకుళం. ఆముదాలవలసల వైసీపీ ఇంచార్జు మార్పు జరిగితే తమ్మినేని ఎవరిని ప్రతిపాదిస్తారు.. జిల్లా అధ్యక్షుడిగా ఉన్న ధర్మాన కృష్ణ దాస్ ఎవరు పేరును క్రాస్ చెక్ చేసి అధిష్టానానికి సూచిస్తారు అన్నదే ఇప్పుడు ఆముదాలవలస నియోజకవర్గం వైయస్సార్ పార్టీ అభిమానులను, కార్యకర్తలను కలవర పెడుతుంది. ఈ చర్చికి ఎప్పుడు అడ్డుకట్ట వేస్తారు... నియోజకవర్గం లో మంచి పోరాటపటిమ., పాలకపక్షాన్ని దీటుగా ఎదుర్కోగలగా వ్యక్తిని ఎప్పుడు ప్రకటిస్తారో కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# మురికి..
## ఏది మురికి..ఎవరు మురికి

మొదటిపేజీ తరువాయి

ఒక మనిషి ఎక్కడ పుట్టాము...ఎలా పెరగినాము అన్నది ఇక్కడ ప్రామాణికం కాదు..ఆ వ్యక్తి యొక్క ప్రవర్తన ఆధారంగా అతని చేష్టలు ,నడవడిక, అలవాట్లు, సమాజ పోకడలు చూసి నిర్ణయిస్తారు. అంతే కానీ మురికి నుంచి వచ్చాను కాబట్టి మురికి పనులు చేస్తా అంటే మురికి వాడలనుంచి వచ్చి ఈ దేశానికి ఒక గొప్ప విధి విధానాలు అందించిన మహనీయుడు డా.బాబా సాహెబ్ అంబెద్కర్ రచించిన రాజ్యాంగ ము ఒప్పుకోదు గా. గుర్రం జాషువా ఒక తెలుగు కవి. తెలుగు సాహితీ లోకంలో ఆయన దిగ్గజ వ్యక్తి. తన అపారమైన జ్ఞానం తో మరియు కుల ఆధారిత వివక్ష కార ణంగా అతను ఎదుర్కొన్న పోరాటం ద్వారా, జాషువా తన కవిత్వాన్ని విశ్వవ్యాప్త విధానంతో రాశాడు. అతని కలకాలం కవిత్వం మరియు సాహిత్యం కోసం అతను "మిలీనియం కవి" అని పిలువబడ్డాడు. ఆయనేమి మురికి వాడలనుంచి వచ్చాను అని మురికి పనులు చేయలేదే.ఏది మానవత్వం ఏది మానవ సమాజం అని విసదీకరించి విస్తృతం చేసాడు. విశ్వనాథ సత్యనారాయణ కృష్ణాజిల్లా వాసి ఓ కుగ్రామం లో పుట్టాడు...అయినంత మాత్రా న మేధావి గా రాణించాడు.ఆయనెప్పుడు మురికి గ్రామంలో పుట్టాను అని అనలేదే. దేశ వర్ధమాన కాల పరిస్థితిల కారణంగా ప్రజలు జీవించే ప్రదేశం లో సరైన వసతులు కల్పించడంలో కొంత వెనుకబడిన ప్రాం తాల్లో మురికి కనిపిస్తుందే తప్ప మనిషి పుట్టుక చావు రెండూ కూడా మురికిలో నే జరిగేవి.తల్లి గర్భం నుంచి వచ్చిన తరువాత మురికిని శుభ్రం చేసిన తరువాత నే శిశువు ను బైటికి ఇస్తారు. ఎంత సంపన్నుడు అయి నా మురికి అంటు కో కుండా పైకి రాలేరు. మరణం కూడా అంతే లేనివాడైన ఉన్నవా డైన చివరికి చితిలో ఒక్కటే మిగిలేది బుడిదే. అది మురికి వాసన వస్తుంది. పొట్ట కూటి కోసం నిద్రలే చింది మొదలు మురికి ని శు భ్రం చేసి పారి శుధ్య కార్మి కులు ఆ పని అవ్వ గానే మురికిని శుభ్రం చేసుకుని హాయి గా జీవిస్తూ ఉంటారే వారెప్పుడు మురికి మాటలు మురికి పనులు చేయరే.ఇక్కడ వృత్తి ధర్మం వేరు జీవన విధానం వేరు. అంతెందుకు ఓ కళాసంస్థ పెట్టి రిజిస్టర్ లేకుండా ఓ పార్టీ బ్యానర్ కట్టి పాటలు పాడటం వరకు పర్లేదు.ఏ అర్హత ఉందని గాణ సరస్వతి, జూనియర్ బాలు ఇలా అవార్డులు ఇస్తున్నారు. అది సక్రమ మేనా ఇదే మురికి నోరుతో ఓ గాయకుడి దగ్గర ఓ గాయని మణిని ఏదో మాట్లాడటం తెలియగానే ఎప్పటి నుంచో ఆ గాయనీ గాయకులతో పాటలు పాడించు కుని ఆహా ఓహో అని ఇప్పుడు వారి ఊసే లేకుండా పోయిందే వీటినే మురికి పనులు అంటారు ఇలా కారుకూతలు కుసేవారు మురికి వాడల్లో ఉండాలని అనరు.చేసే తప్పుడు పనులు కు మురికి మురికి అని అంటించు కొంటె అది ఎవడి కర్మ వాడిది. ఊరు గొప్ప పేరు దిబ్బ అని చెప్పుకుంటూ మురికి మాటలు మాట్లాడడం వల్లనే ఆ పంతులు కూడా అన్ని మురికి కూతలు కుసాడెమో మరి.సద్బ్రహ్మణుడు నోటి వెంట శాంతి మాటలు రావాల్సింది సహనం కోల్పోయి సై అని తొడగొట్టేంత స్థితికి వచ్చారంటే ఏమనాలో విజ్ఞులైన కళాభిమానుల, కళాపోషకులు ఆలోచన చేయాలి. పోనీ మురికి నుంచి వచ్చి కళామ తల్లిని ఆరాధిస్తూ కళ లను బ్రతికేస్తున్నావని అను కుంటే ఆమురికి మాటలను కట్టడి చేయాల్సింది పోయి స్థాయి వయస్సు మరిచి గ్రూప్ లలో ఫా ర్వర్డ్ చేయడమంటే వీరేంత మురికి మును షులో మరి ఆలోచించాలి అభిమాన కళాకారులు. ఇలాంటి వారి వల్లే కదా కళా రంగం కళావిహీనం గా మారిపోతున్నది. సరే కౌతాలో మేధావులే ఉన్నారని అనుకుంటే సింగర్ సురేష్ తో స్నేహం ఉందని ఓ కళాసంస్థ అధినేత కృష్ణలంక లో కళాభిమానుల కోసం కార్యక్రమం ఏర్పాటు చేసుకుంటే ఆ కార్యక్రమాన్ని కుట్రలు చేసిందెవరు అన్నది తెలిస్తే మరి ఈ కళా సంస్థలు అధినేతలను కళాభిమానుల ఏమి చె య్యాలో ఆలోచన చేయాలి. ఇది ఇక్కడ జరుగుతున్న తీరు ఇప్పటికయినా కళారం గాన్ని పోషిస్తున్న కళాపోషకులు ఆలోచన చేసి అర్థవంతమైన పనులు చేయాలని పలువురు కళాకారులు కోరుకుంటున్నారు.

# పరిపాలనలో చంద్రబాబు నాకు స్ఫూర్తి

ప్రజాభూమి ప్రతినిధి,కృష్ణా:

ప్రజా ప్రతినిధులుగా ఉన్నంత కాలం పరిపాలన, రాజకీయాలను వేర్వేరుగా చూడాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవం ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో బలమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎంతో అనుభవం ఉన్న నాయకుడు మనకు అవసరమని... చంద్రబాబు వంటి నాయకుడి అనుభవాన్ని వినియోగించుకోవాలని, లేకపోతే తప్పు చేసినట్టే అవుతుందని పవన్ స్పష్టంచేశారు. అందుకే టీడీపీతో కలిసి కూటమిగా ఏర్పడ్డామని అన్నారు. పరిపాలనలో చంద్రబాబు తనకు స్ఫూర్తి అని మరోసారి స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా కంకిపాడులో పల్లె పండుగ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోమవారం ప్రారంభించారు. పల్లెల్లో వెలుగులు నింపాలని, సంక్రాంతికి కొత్త కళ సంతరించుకుని అంతా సంతోషంగా ఉండాలని స్పష్టంచేశారు.ఉపాధి హామీ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా ₹4,500 కోట్ల వ్యయంతో 30 వేల పనులు, 8 లక్షల కుటుంబాలకు వందరోజుల ఉపాధి హామీ పని దినాలు, 3 వేల కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం, 25 వేల గోకులాల నిర్మాణం, 10 వేల ఎకరాల్లో నీటి సంరక్షణ కందకాలు తవ్వకం పనుల ప్రారంభ శిలాఫలకాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ ఆవిష్కరించారు. కంకిపాడు పంచాయతీలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 95.15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 11 అంతర్గత సిమెంటు రహదారులు రెండు మినీ గోకులాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.పునాదిపాడు గ్రామపంచాయతీలో రూ. 52 లక్షల అంచనా వ్యయంతో రెండు అంత ర్గత రహదారుల నిర్మాణానికి, పునాదిపాడు గ్రామంలో రూ. 54 లక్షల అంచనా వ్యయంతో సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి పవన్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వాన్ని పదేపదే విమర్శించడం తనకు ఇష్టం ఉండదని ఈ సందర్భంగా పవన్ అన్నారు. వైసీపీ అధికారంలో ఉండగా ఎప్పుడైనా ప్రజా సమస్యలను పరిష్కరించారా అని ప్రశ్నించారు. "వైసీపీ హయాంలో151 మంది ఎమ్మెల్యేలు ఉండేవారు. వారెప్పుడైనా ప్రజల సమస్యలపై ఇలా స్పందించారా? ఎంతసేపు వారి నోటి వెంట బూతులు, తిట్లు తప్ప, ప్రజల సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధి లేదు"అని పవన్ విమర్శించారు."ప్రతి గ్రామంలో పనుల పురోగతి, నిధులు చెల్లింపుపై డిస్ ప్లే బోర్డులు ఏర్పాటు చేశాం. మేము పారదర్శకంగా ఉన్నప్పటికీ.. అధికారులు కూడా బాగా పని చేయాలి. ఓ ఐఎఫ్ఎస్ అధికారి నా పేరు చెప్పి డబ్బులు అడగినట్లు తెలిసింది. నా దృష్టికి రాగానే విచారణ చేసి, అవసరమైతే సస్పెండ్ చేయాలని ఆదేశాలు జారీ చేశాం. అవినీతి అధికారులు మాకు వద్దు. ఎవరు లంచం పేరుతో ఇబ్బంది పెట్టినా మా దృష్టికి తీసుకురండి. మేము ప్రజలకు సేవ చేయడానికే వచ్చాం.. అభివృద్ధి చేయడం మా బాధ్యత. కంకిపాడులో కూడా డిస్ ప్లే బోర్డులు ఉంటాయి. ప్రజలందరు వివరాలు తెలుసుకోవచ్చు. దేశ చరిత్రలో గ్రామ సభలు, అభివృద్ధి పనులు ఒకేసారి జరగడం ఏపీలోనే చూస్తున్నాం. అన్ని గ్రామ పంచాయతీ వారోత్సవాలలో పనులు ఇవాళ ప్రారంభం అయ్యాయి. పనులు పూర్తి కావాలంటే.. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.పరిపాలన ఎలా చేయాలనే అంశంలో నాకు సీఎం చంద్రబాబునాయుడు స్ఫూర్తి. క్యాబినెట్ సమావేశాల్లో చంద్రబాబు బలంగా మాట్లాడతారు. అధికారులు లేవనెత్తే సందేహాలకు కూడా బాబు చెప్పే సమాధానాలు ఆశ్చర్యం కలిగిస్తాయి. పంచాయతీరాజ్ శాఖలో 30 వేల పనులు చేయాలంటే ఎన్నో శాఖల సహకారం, సమన్వయం తప్పని సరి. ప్రభుత్వాన్ని నడిపే వ్యక్తులకు చిత్తశుద్ధి ఉంటేనే ప్రజలకు మంచి జరుగుతుంది. అధికారులు సమన్వయంతో పని చేసి లక్ష్యాలను చేరుకున్నందుకు అభినందనలు. జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్ర అభివృద్ధిలో కీలకమైనది. ఏటా రూ.10వేల కోట్ల నిధులు జాతీయ ఉపాధి హామీ పథకం కింద వస్తాయి. మీ ప్రాంత ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఎలా పని చేస్తారో మీ అందరికీ తెలుసు. కంకిపాడు నుంచి రొయ్యూరు వరకు ఉన్న రోడ్డును సుందరీకరించేందుకు ఏర్పాట్లు చేయా లని అధికారులను ఆదేశించారు. ఎదురుమొండి నుంచి గొల్ల మంద వరకు బ్రహ్మయ్య గారి లంక గ్రామా లకు వెళ్లలేని పరిస్థితి ఉందని చెప్పారు. కలెక్టర్ బాలాజీ సహా ఎమ్మెల్యేలు ఈ సమస్యను నా దృష్టికి తీసుకు వచ్చారు. లంక గ్రామాలలో ఉన్న కనెక్టివిటీ రోడ్లు వేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తున్నా" అని పవన్ అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజల సమస్యలే అజెండాగా ఎమ్మెల్యేలు పని చేస్తున్నారు. ఊరి అభివృద్ధి కోసం జరుపుకుంటున్న పల్లె పండుగతో గ్రామాల్లో అభివృద్ధి చూస్తాం. వంద రోజుల ఉపాధి హామీ పథకంతో ఆర్థికంగా ఎదగాలి. ఆగస్టు 23న ఆమోదించిన అన్ని పనులకు కలెక్టర్లు అనుమతులు ఇచ్చారు. ఇవాళ పండుగ వాతావరణంలో భూమి పూజ చేసుకున్నాం. సంక్రాంతి నాటికి పనులన్నీ పూర్తి చేసి, మరోసారి పల్లెల్లో పండుగ చేసుకుందాం" అని పవన్ చెప్పారు.ప్రధాని మోదీతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని పవన్ కళ్యాణ్ అన్నారు. "ప్రధాని మోదీతో నాకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అలా అని తరచూ వెళ్లి కలవలేను. కోనసీమలో రైల్వే కూత వినిపించాలని ప్రజల కోరిక. బాపట్ల, మచిలీపట్నం, కోనసీమ ప్రాంతాల సమస్యలను మోదీ దృష్టికి తీసుకెళ్తా. నేను మాట ఇస్తే నిలబడే వ్యక్తిని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కొన్ని సమస్యలు చెప్పారు. అందరిలా చేసేద్దాం అని మాటలు చెప్పను. అందుకే అధికారులతో మాట్లాడి సమస్యలకు పరిష్కారం వెతుకుతాను. అన్నారు. ఓజి ఓజి అంటూ అభిమానులు నినాదాలు చేస్తున్నారు. నాకు చాలా కాలం ఓజి అంటే మోదీ అని వినిపించేది. ఆ తరువాత ఓజి అని అర్థం అయ్యిందని చమత్కరించారు. ముందుగా రోడ్లు, మన ప్రాంతాలు బాగు చేసు కుందాం. ఆ తరువాత వినోదాన్ని ఆస్వాది ద్దాం. నాయకుడిగా, హీరోగా నన్ను అభిమానిస్తారు. నాతోటి హీరోలందరిలో ఒక్కొక్కరిదీ ఒక్కో శైలి అందరు హీరోలు బాగుండాలి, మంచి సినిమాలుచేయాలి. ముందు బాధ్యతతో పని చేయాలి. ఆ తరువాత వినోదం తప్ప కుండా ఉంటుంది. కూటమి ప్రభుత్వంలో ప్రజల సమస్యలే అజెండాగా ఎమ్మెల్యేలు పని చేస్తున్నారు. ఊరి అభివృద్ధి కోసం జరుపుకుంటున్న పల్లె పండుగతో గ్రామాల్లో అభివృద్ధి చూస్తాం. పవన్ కళ్యాణ్ దగ్గరే డబ్బులు ఉన్నాయని చంద్రబాబుకు అధికారులు చెప్పారట. నేను ఆరా తీస్తే ఉపాధి హామీ పథకం ద్వారా ఏడాదికి వచ్చే రూ.పది వేల కోట్ల నిధుల గురించి మాట్లాడినట్లు తెలిసింది" అని పవన్ అన్నారు.

## భయం...భయం... బుడమేరు భయం

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో బ్రతుకు జీవుడా అని జీవిస్తున్న బడుగు జీవులకు బడా శాపంగా మారుతోంది బుడమేరు.ఇప్పటికయినా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపరేషన్ బుడమేరు పై ఆలో చించి బడాబాబుల ఒత్తిడికి తలొగ్గకుండా తక్షణ చర్యలు చేపడితే ఇలాంటి తప్పిదాల నుంచి బైట పడొచ్చు అన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు అక్కడి ప్రజలు.

# ఉద్యోగ కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్క్ పాలసీపై మరికొంత కసరత్తు జరగాలని ముఖ్యమంత్రి సూచించారు. మిగిలిన మూడు పాలసీలను వచ్చే క్యాబినెట్ ముందుకు తీసుకువచ్చేందుకు ఈ సందర్భంగా నిర్ణయించారు. నూతన పాలసీతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు ఆస్కారం ఏర్పడుతుందని సిఎం అన్నారు. దాదాపు 7-8 శాఖల్లో నూతన పాలసీలకు శ్రీకారం చుడుతున్న ప్రభుత్వం....వీటి రూపకల్పనపై మూడు నెలలుగా కొత్త కసరత్తు చేస్తోంది. ముఖ్యమంత్రి సూచనలు, పరిశ్రమ వర్గాల అభిప్రాయాలు, ఉత్తమ ఫలితాలు ఇచ్చిన ఇతర రాష్ట్రాల విధానాల ఆధారంగా అధికారులు పాలసీలు రూపొందించి ముఖ్యమంత్రి ముందు ఉంచారు. వీటిపై సిఎం లోతుగా చర్చించి సమీక్ష నిర్వహించారు. ప్రతి పాలసీ తయారీలో తన అనుభవాలు, ఆలోచనలు పంచుకున్నారు. ఈ సమీక్షలో అధికారులు ఆయా పాలసీలపై ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ అమల్లోకి వచ్చిన వెంటనే పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన వారికి అదనంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు ప్రతిపాదించనట్లు తెలిపారు. కన్సెంట్ ఆఫ్ ఎస్టాబ్లిష్మెంట్, డేట్ ఆఫ్ కమర్షియల్ ప్రొడక్షన్ ఇచ్చిన మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేలా డ్రాఫ్ట్ పాలసీలో ప్రతిపాదనలు చేశారు. ఎక్కువ ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు అదనంగా 10 శాతం ప్రోత్సాహకం ఇచ్చేలా ఇండస్ట్రియల్ పాలసీ విధానాలను రూపొందించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడు తూ ....దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో అకౌంట్ ద్వారా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంలో ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా కంపెనీలకు జాప్యం లేకుండా ఎస్క్రో అకౌంట్ ద్వారా ఇన్సెంటివ్ లు దక్కుతాయని...ఇది పారిశ్రామిక ప్రగతికి, ఉద్యోగ కల్పనకు దోహదం చేస్తుందని సిఎం అభిప్రాయపడ్డారు. త్వరితగతిన ఉపాధి, ఉద్యోగాల కల్పనకు ఇలాంటి కీలక నిర్ణయాలు దోహదం చేస్తాయని....ఈ విషయంలో సాధ్యాసాధ్యాలను, విధివిధానాలను సమగ్రంగా స్టడీ చేసి.....నివేదిక ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ఒక కుటుంబం...ఒక పారిశ్రామిక వేత్త అనే కాన్సెప్ట్ తో ఎంఎస్ ఎంఈ పాలసీ ఉండాలని..అది కూటమి ప్రభుత్వ విధానమని సిఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. అదే విధంగా గత క్యాబినెట్ లో ప్రకటించినట్లు అమరావతిలో దివంగత పారిశ్రామిక వేత్త రతన్ టాటా పేరున రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం ప్రకటించారు. పారిశ్రామిక రంగ అభివృద్ధికి దోహదపడేలా ప్రత్యేక రతన్ టాటా హబ్ తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. స్కిల్స్ డెవలప్మెంట్, ఇన్నోవేషన్, స్టార్టప్స్, ఫెసిలిటేషన్ కేంద్రంగా అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని సిఎం అన్నారు. రాష్ట్రంలోని 5 ప్రాంతాల్లో హబ్ కు అనుబంధంగా సెంటర్స్ ఏర్పాటు జరుగుతుందని....ఒక్కో సెంటర్ కు ఒక్కో మల్టీనేషనల్ కంపెనీ మెంటార్ గా ఉండేలా డిజైన్ చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఆక్వా, ఫౌల్ట్రీ రంగంలో వచ్చిన విధంగా ఫుడ్ ప్రాసెసింగ్ లో ఫలితాలు వచ్చే విధానాలను అమలు చేయాలని ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సూచించారు. ఫౌల్ట్రీ రంగంతో పాటు పాడి పరిశ్రమ, మేకలు, గొర్రెలు పెంపకానికి ప్రాధాన్యతను ఇవ్వాలని.. .తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని అన్నారు. ప్రభుత్వ పాలసీల్లో ఈ అంశాలను చేర్చాలని సిఎస్ సూచించారు. ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మహిళా వ్యాపారవేత్తలకు అదనంగా 5 శాతం ఇన్సెంటివ్ ఇచ్చేలా ప్రతిపాదించాలని సిఎం సూచించారు. ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్స్ పాలసీపైనా అధికారులతో చర్చించారు. అయితే మరింత కసరత్తు తరువాత క్యాబినెట్ ముందుకు ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీని తీసుకురావాలని సిఎం సూచించారు. ఈ సమీక్షలో మంత్రులు టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

3 | మంగళవారం , అక్టోబర్ 15, 2024 | Tuesday, October 15, 2024 | ప్రజాభూమి | ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా

# భారీ వర్ష సూచనలు ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండండి

**ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోండి**

**వర్షపు నీరు రోడ్లపైన నిలవకుండా డిసిల్టింగ్ పనులు ప్రారంభించండి**

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**

**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:**

నగరంలో భారీ వర్షపు సూచనలు ఉన్నందున సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకునే బాధ్యత సిబ్బందిదే అని, బ్లాక్ స్పాట్లను గుర్తించి ముందుగానే డీసిల్టింగ్ ప్రక్రియని మొదలు పెట్టమని అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. సోమవారం సాయంత్రం కమిషనర్ 8వ డివిజన్ సిద్ధార్థ నగర్ ప్రాంతంలో పర్యటించి క్షేత్రస్థాయిలో డ్రైన్ లను పరిశీలించారు. అక్కడ నుండి వెంటనే జోనల్ కమిషనర్లు, శాఖాధిపతులు, సచివాలయం సిబ్బంది, స్పెషల్ ఆఫీసర్ల తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు .ఈ టెలి కాన్ఫరెన్స్లో భారీ వర్షం సూచనలు ఉన్నందున అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ప్రతి సచివాలయం పరిధిలో ఉన్న ప్రజలందరికీ ఈ సమాచారాన్ని అందచేయడమే కాకుండా ప్రతి సచివాలయం పరిధిలో ఉన్న చాకింగ్ పాయింట్లను గుర్తించి వెంటనే అక్కడున్న ప్లాస్టిక్కు, ఫ్లోటింగ్ గార్బేజ్, డీజిల్టింగ్ చేసి వర్షపు నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా సులువుగా వెలిపోయేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షం పడక ముందే, వర్షపు నీరు నిలువ ఉండే చోట్ల ను గుర్తించి డీజిల్టింగ్ ప్రక్రియను ను మొదలుపెట్టి, ఇప్పుడు వర్షం పడిన నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో కూడా నీటి నిల్వలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షం పడిన వెంటనే సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉంటూ ఫీల్డ్ లో వర్షపు నీటి నిలువలను ఎక్కడ నిలవకుండా చూసుకోవాలని, అధికారులు జోనల్ కమిషనర్లు వారి వారి ప్రాంతాలలో దగ్గరుండి పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎదుటి భారీ వర్షం వచ్చినా వర్షాన్ని మనం ఆపలేము, కానీ వర్షం వల్ల ప్రజలు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకునే ప్రక్రియను మనం వెంటనే మొదలుపెట్టి ప్రజలను ఇబ్బంది కలగకుండా చూసుకునే టట్టు మనం చేయగలం కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని కమిషనర్ అన్నారు. బుడమేరు వరదలలో, దసరా ఉత్సవాలలో సిబ్బంది పనితీరును మెచ్చుకున్నారు. ఇప్పుడు భారీ వర్షం సూచనలు ఉన్నాయి కాబట్టి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉంటాయి కాబట్టి వర్షాలు పడినప్పుడు కూడా సిబ్బంది అంతే అప్రమత్తంగా ఉంటూ ప్రజలను సురక్షితంగా చూసుకోవాలని, ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నొక్వల్, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వాహణలో లోపం లేకుండా చూసుకోండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

**ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:**



పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలి అని, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం సాయంత్రం తన పర్యటనలో భాగంగా కృష్ణవేణి ఘాట్, పటమట హై స్కూల్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు అక్కడున్న అధికారులతో అన్నారు.ముందుగా కృష్ణవేణి కాట్ లో పర్యటించి అక్కడ జరుగుతున్న పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు, భవాని భక్తులు విడిచి పెట్టే రెడ్ క్లాత్ ను ఎప్పటికప్పుడు తీసేస్తూ పరిశుద్ధ నిర్వహణ పక్కగా జరిగేటట్టు చూసుకోవాలని అధికారులు ఎప్పటికప్పుడు ప్రేవేక్షిస్తూ ఉండాలని ఆదేశాలించారు. తదుపరి పటమట హైస్కూల్ రోడ్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చూసుకోవాలని ప్రజారోగ్య సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు, అలాగే బాత్రూంలో నిర్వహణ, నీటి సరఫరా ఇంజనీరింగ్ తదితర అంశాలు ఇంజనీరింగ్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. అన్న క్యాంటీన్ కిచెన్ లో ఉన్న ప్లేట్లు పరిశుభ్రంగా ఉన్నాయా లేవా అని దగ్గరుండి పరిశీలించారు. అన్న క్యాంటీన్ స్పెషల్ ఆఫీసర్లు ఆహారంలో నాణ్యత ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నొక్వల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, ఇతర ఇంజనీరింగ్ మరియు సానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ శాఖ ఏడిగా ఆంజనేయులు బాధ్యత స్వీకరణ.

**ప్రజా భూమి, రేణిగుంట**



రేణిగుంటనూతన విద్యుత్ శాఖ అసిస్టెంట్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏడి )గా ఆంజనేయులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో నూతన ఏడి కి విద్యుత్ శాఖ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం ఆయనను విద్యుత్ శాఖ సిబ్బంది ఘనంగా శాలువాలతోసన్మానించారు. ఈ సందర్భంగా ఏడి ఆంజనేయులు మాట్లాడుతూ రేణిగుంట మండలంలో విధుల్లో చేరడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.అధికారుల సమన్వయంతో, ఇతర విభాగాల సహకారంతో విద్యుత్ అంతరాయం లేకుండా తన వంతు సేవలు అందించడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని పేర్కొన్నారు.తాను విధులు నిర్వహిస్తున్న సందర్భంగా విద్యుత్ శాఖ ఇతర అధికారులు కూడా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని వెల్లడించారు. అన్ని గ్రామాల్లో ఉన్న లైన్ మెన్లను, ఇతర సిబ్బంది, సమన్వయం, సహకారంతో పకడ్బందీగా సేవలందియడానికి తన సహాయ సహకారాలు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఆంజినేయులు వెల్లడించారు. వర్షాకాలంలో అంతరాయం లేకుండా, విద్యుత్ సమస్యల పరిష్కారానికి, ప్రమాదల నివారణకు కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో విద్యుత్ అధికారులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ న్యూఢిల్లీ జాతీయ అధ్యక్షులు

**ప్రజా భూమి గాజువాక:**

ఉమెన్స్ డెవలప్మెంట్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి జెల్లా బాలమణి గౌడ్ని మానవ హక్కుల విభాగం తెలంగాణ రాష్ట్ర స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియామక పత్రాన్ని నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ న్యూఢిల్లీ జాతీయ అధ్యక్షులు నెల్లి గురుదేవ్ నియామక పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు.నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ న్యూఢిల్లీ జాతీయ అధ్యక్షులు.. నెల్లి గురుదేవ్ తెలంగాణ పర్యటనలో జెల్లా బాలమణి గౌడ్ గారి విశిష్ట సేవలను గుర్తించి ముఖ్యంగా పేదలు,అణగారిన వర్గాల సంక్షేమం కోసం అహోరాత్రులు శ్రమించి విద్య, వైద్యం, అనాథ సంక్షేమం మరియు మానవ హక్కుల పరిరక్షణ కోసం చేసిన విశిష్ట కృషికి గాను తెలంగాణ మానవహక్కుల విభాగానికి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కదలి సత్యనారాయణ దక్షిణ భారత ప్రముఖ ఆస్ట్రాలజిస్ట్, కుదుపూడి శ్రీనివాసరావు తెలంగాణ ఓ.బి.సి నాయకులు, శ్రీ సాయి బాబా గౌడ్ హ్యూమం రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు ,డాక్టర్ వెంకటేష్ జద్చర్ల తదితరులు పాల్గొన్నారు.




# అత్యంత పారదర్శకంగా మద్యం దుకాణాల కేటాయింపు

**- 113 దుకాణాలకు దరఖాస్తుదారుల సమక్షంలో పూర్తయిన లాటరీ ప్రక్రియ**

**- జిల్లా కలెక్టర్ డా. జి.సృజన**

**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:**



ఎన్టీఆర్ జిల్లా పరిధిలో 113 ప్రైవేటు మద్యం దుకాణాలను లాటరీ ద్వారా కేటాయించే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టి, విజయవంతంగా పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు.రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ, గురునానక్ కాలనీ ఎన్ఏసీ కళ్యాణమండపంలో నూతన మద్యం విధానానికి (2024-26) సంబంధించి లాటరీ ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ జరిగింది.ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా 113 మద్యం షాపులకు 5,825 మంది దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, పటిష్ట ప్రణాళికతో జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, జాయింట్ కలెక్టర్ డా. నిధిమీనా ఆధ్వర్యంలో లాటరీ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ గెజిట్ సీరియల్ నంబరు ప్రకారం లాటరీ ద్వారా దరఖాస్తుదారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా దుకాణాలను కేటాయించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సృజన, విజయవాడ ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాస్, జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు ఒక బృందంగా, జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధిమీనా, ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డిస్టిలరీస్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ బి.స్వాతి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్వీ రామశివ మరో బృందంగా లాటరీ ప్రక్రియను నిర్వహించినట్లు వివరించారు. రెండు హాళ్లలో వీడియోగ్రఫీ, సీసీ టీవీ కెమెరాల నిఘా మధ్య షాపుల వారీగా లాటరీ ప్రక్రియను నిర్వహించినట్లు తెలిపారు.పోలీస్, ట్రాఫిక్తో పాటు వివిధ శాఖల సమన్వయంతో ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా పూర్తిచేసినట్లు కలెక్టర్ సృజన వివరించారు.

# మద్యం షాపుల టెండర్ల ఓపెన్ లాటరీ ప్రక్రియ ప్రశాంతంగా అత్యంత పారదర్శకంగా పూర్తి:

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్





**ప్రజా భూమి,తిరుపతి,**

జిల్లాలో ప్రభుత్వ నూతన మద్యం పాలసీ మద్యం షాపుల టెండర్లకు సంబంధించిన ఓపెన్ లాటరీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు.సోమవారం ఉదయం నుండి తిరుచానూరు శిల్పారామం ఫంక్షన్ హాల్ నందు మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ గారు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, సంబంధిత ఎక్సైజ్ అధికారులతో కలిసి ప్రారంభించారు. మొత్తం 227 షాపులకు 3920 దరఖాస్తులు అందడం జరిగిందని వాటికి సంబంధించిన లాటరీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, దరఖాస్తుదారుల సమక్షంలో నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. సదరు ప్రక్రియ 227 మద్యం షాపులకు మధ్యాహ్నం వరకు పూర్తి అయిందని తెలిపారు. లాటరీ డిపోలో విజేతలుగా మద్యం షాపు దక్కించుకున్న వారు అక్టోబర్ 16 నుండి మద్యం షాపులను ప్రారంభించాల్సి ఉంటుందని, రేపు మద్యం డిపో నుండి స్టాక్ ను తీసుకెళ్లాల్సి ఉంటుందని సంబంధిత ఫీజును ఆరు విడతలుగా చెల్లించవచ్చని తెలిపారు. మొదటి విడత ఇన్స్టాల్మెంట్ ఈరోజు లేదా రేపు సాయంత్రం లోపు కట్టాల్సి ఉంటుందని తెలిపారు. లాటరీ ప్రక్రియ జరుగుతున్న ఫంక్షన్ హాల్ నందు లక్కీ విజేతగా మద్యం షాప్ దక్కించుకున్న వారు చలాన క్యాష్ డిపాజిట్ చేయుట కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు కౌంటర్లు ఏర్పాటు చేశారని పలువురు సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నాగమల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జెసి వారి సహకారంతో అత్యంత పారదర్శకంగా మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియను చక్కగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మద్యం షాపుల టెండర్ల ద్వారా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖకు సుమారు 78.40 కోట్లు రూపాయల రెవెన్యూ సమకూరిందని తెలిపారు. మద్యం దుకాణాలు ఈనెల 16 నుండి ప్రారంభించాలని, ఉదయం 10 గం.ల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే తెరిచి ఉంచాల్సి ఉంటుందని తెలిపారు. ఈ మద్యం దుకాణాల లైసెన్స్ 2024 నుండి 30సెప్టెంబర్ 2026 వరకు చెల్లుబాటు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసాచారి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వాసుదేవ చౌదరి, ఊహా శ్రీ, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "జిల్లా పోలీసు కార్యాలయం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 77 పిటీషన్లు

## జిల్లా ఎస్పీ పి.జగదీష్

**ప్రజాభూమి బ్యూరో, అనంతపురము**



"జిల్లా పోలీసు కార్యాలయం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక"(పిజిఆర్ఎస్)లో జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ 77 పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలమూలల నుండీ ప్రజలు విచ్చేసి తమ సమస్యలపై స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. పిటీషనర్లతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల గొడవలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

**-40 లక్షలతో సిసిరహదారులకు భూమి పూజ**

**-ఎంపీడీవో విజయలక్ష్మి**

**ప్రజాభూమి ,రాప్తాడు**



గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామస్తులతో కలిసి స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించేందుకు ఒక పండుగ వాతావరణ తీసుకురావాలని పల్లె పండుగ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు సోమవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని హంపాపురం ,బండమీద పల్లి గ్రామాల్లో సీసీ రోడ్ల పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని గ్రామ పంచాయతీల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని సూచించారు గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకు ఆయన సూచించారు . హంపా పురంలో 20 లక్షలతో సిసి రోడ్లు మురుగు కాలువలు నిర్మిస్తున్నామని బండ మీద పల్లి గ్రామంలో 20 లక్షలతో సిసి రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రవికుమార్ నాయకులు ప్రతాప్ , నాగరాజు, మధు, వెంకట్ రాముడు, ఏపీఓ ,ఫీల్డ్ అసిస్టెంట్లు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్లకు ఏ సమస్య వచ్చినా.. మీ దగ్గుపాటి ఉన్నాడని మర్చిపోవద్దు

**నా గెలుపులో క్రిస్టియన్ల పాత్ర ఎంతో ఉంది**

**పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**పాస్టర్స్ కి 3నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు.. ఈ నెలలో వస్తాయి**

**ప్రజాభూమి బ్యూరో, అనంతపురము**

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో క్రిస్టియన్లకు ఏ సమస్య వచ్చినా.. నేనున్నానన్నది మర్చిపోవద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని జీసస్ నగర్ లో ఉన్న ఫెయిత్ చర్చిలో పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగ్గుపాటి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ల సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నా గెలుపులో క్రిస్టియన్ల పాత్ర.. అలాగే పాస్టర్ల పాత్ర ఎంతో ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ఎంతో బాధ్యతగా వ్యవహరించి.. ఎన్నికల్లో ఓట్లు వేశారన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం 15ఏళ్లు వెనక్కు పోయిందన్నారు. 12 లక్షల కోట్ల రూపాయలు అప్పులు భారం రాష్ట్రం మీద పడిందన్నారు. దీనివల్ల ప్రస్తుత ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు ఉన్నాయన్నారు. ఒకటవ తేదీ పింఛన్లు, వేతనాలు, అన్నదాతలకు చెల్లించాల్సిన బకాయిలు అన్ని ఒక్కొక్కటిగా చేస్తూ వస్తున్నామన్నారు. ప్రస్తుతం క్రిస్టియన్ కార్పొరేషన్ ద్వారా ఏటా 200 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. చర్చిలకు మరమ్మత్తులు, నూతన చర్చల నిర్మాణం ఇతరత్రా వాటికి నిధులు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. పాస్టర్లకు గత మూడు నెలలుగా గౌరవ వేతనం అందలేదని.. వారికి ఈ నెలలోనే ఆ వేతనాలు అందుతాయన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో క్రిస్టియన్ల సమస్యల మీద తాను వ్యక్తిగతంగా దృష్టి సారిస్తానని చెప్పారు. చర్చిల మరమ్మత్తులే కాకుండా ఎక్కడైనా... కొత్త చర్చిల నిర్మాణం కోసం స్థలం చూపిస్తే.. అందులో నా వ్యక్తిగత సాయం కూడా ఉంటుందని అన్నారు. కేవలం చర్చిలు మాత్రమే కాకుండా మీ వ్యక్తిగత సమస్యలు ఏవైనా ఉన్నా.. తన దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించడం నా బాధ్యతగా స్వీకరిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు కొండవీటి సుధాకర్ నాయుడు, పాస్టర్ విజయ్ కుమార్, టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామి దాసు, పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు,అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు, జాయింట్ సెక్రెటరీ పాస్టర్ వి మనషే, సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్, ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్ రూఫస్ కుమార్, పాస్టర్ శాంత వర్ధన్ , పాస్టర్. జహంగీర్ జాషువా, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్. రెవ. బందెల రాజు అసోసియేషన్ గౌరవ సలహాదారులు వై.పి బాబు, బిషప్. వాసు అనిల్ కాంత్, నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు జే. ఆనంద్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇ మండలాల్లో మద్యం దుకాణాలు వీరికే

**ప్రజాభూమి,మడకశిర:**

నాలుగు మండలాలలోనూ మద్యం దుకాణాలు టిడిపి నాయకుల దక్కించుకున్నారు. మండలాల వారిగా మద్యం దుకాణాలు పొందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. రోళ్ల మండలంలో దుకాణం నంబర్ 82 డి.వి. నగేష్ దక్కించుకోగా.అమరాపురం మండలంలో దుకాణం నంబర్ 83 పి.ఎం. పంకజ్ కు లభించగా, 84వ దుకాణం పి.ఎం. సచిన్ లభించినట్లు అధికారులు తెలిపారు. అగలి మండలంలో 85వ దుకాణం ఆర్. రవికుమారు దక్కినట్టు అధికారులు తెలిపారు. మడకశిర నాలుగు మద్యం దుకాణాలను సుబ్బారెడ్డి దక్కించుకున్నారు.

## పల్లెపండుగ పనులతో గ్రామాలు అభివృద్ధి

ప్రజాభూమి, వి.ఆర్.పురం



రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం చుట్టిందనీ, పల్లెపండుగఅనే కార్యక్రమం ద్వారా మంజూరు అయిన పనులతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో ఫణీంద్ర ఆధ్వర్యంలో, మండలంలోని గ్రామ పంచాయతీల్లో సోమవారం వివిధ పనులకు భూమి పూజ కార్యక్రమాలను అధికారులు ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఫణీంద్ర మాట్లాడుతూ పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద వివిధ పనులకు విఆర్ పురం మండలం మొత్తానికి 26.05 కోట్ల రూపాయలు నిధులు మంజూ రయ్యాయని అన్నారు. మంజూరైన నిధులు పంచాయితీల వారీగా చూసుకుంటే చిన్నమట్టపల్లి 2.73 కోట్లు, పెదమట్టపల్లి 5 కోట్లు, జీడిగుప్ప 0.54 కోట్లు, కుందులూరు1.48 కోట్లు,1.87 కోట్లు, రాజుపేట 0.76 కోట్లు, రేకపల్లి 7.9 కోట్లు, రామవరం 2.2 కోట్లు, శ్రీరామగిరి 1.31 కోట్లు, తుమ్మిలేరు 0.27 కోట్లు, వడ్డీగూడెం 2.14 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి అని ఆయన తెలిపారు. మంజూరైన నిధులలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, అన్నవరం వంతెన, గోకులం షెడ్లు, ఫారం పాండ్స్, ట్రెంచెస్, మొదలగు అభివృద్ధి పనులను నేడు శంకుస్థాపనలు చేసి ప్రారంభించామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం లక్ష్మి, ఎంపీటీసీ పి ప్రదీప్ కుమార్, సర్పంచులు పూణెం సరోజినీ, ఎస్ నరసమ్మ, పులి సంతోష్ కుమార్, ఉప సర్పంచ్ ముంజపు రాము, మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు, బురకా కాన్నారావు, జనసేన మండల అధ్యక్షుడు ములకాల సాయి కృష్ణ, వైస్ ఎంపీపీ వద్దాణపు భాగ్యలక్ష్మి, పునెం సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు ఏపిఓ చిరంజీవి రావు, టీఇ కే నాగేశ్వరరావు, టి ఏ లు ఎడ్విన్ బాబు, పి మోహన్ బాబు, కే వర్మ కిషోర్ రెడ్డి, వై వెంకటరమణ, సిహెచ్ సుగిరెడ్డి, రేవు ముత్యాలరావు, బొర్రా సాయిబాబు, కురసం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రేఖపల్లి పీహెచ్సి నీ పరిశీలించిన ఎంపీపీ, స్థానిక సర్పంచ్ సిపిఎం బృందం.

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రినీ ఎంపీపీ కారం లక్ష్మి, స్థానిక సర్పంచ్ పూనెం. సరోజిని తోపాటు సిపిఎం బృందం వారు సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా వారు ఆసుపత్రిలో రోగులను సందర్శించి వారికి సక్రమంగా వైద్యం జరుగుతుందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కారం లక్ష్మి మాట్లాడుతూ ఆసుపత్రిలో డాక్టర్ సిబ్బంది ఎవరూ లేరని సోమవారం సంత కావడంతో అన్ని గ్రామాల నుండి ప్రజలు మండలానికి వస్తారని, డాక్టర్ సిబ్బంది లేకపోవడంతో రోగులు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తున్నారని ఇలాంటప్పుడు గవర్నమెంట్ ఆసుపత్రి ఉండి ఎందుకు అని ఎద్దవా చేశారు. జీతాలు తీసుకుంటున్నారు తప్ప ప్రజలకు సరైన వైద్యం అందట్లేదని తక్షణమే డాక్టర్స్ సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు సరైన వైద్యం అందించాలని వైద్యాధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, ఎంపీటీసీ ప్రదీప్ కుమార్, సిపిఎం జిల్లా నాయకులు పూనెం. సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం. చిన్నబాబు, నాయకులు పంకు. సత్తిబాబు, కె. సత్యనారాయణ, సిహెచ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ శుద్ధ గూడెం రోడ్డుకు భూమి పూజ

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండలంలోని రేఖపల్లి పంచాయతీలో గల శుద్ధగూడెం గ్రామం నుండి పెద్దమట్టపల్లి వరకు పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ ద్వారా రెండు కోట్లతో నిధులతో మంజూరైన రహదారికి, స్థానిక ఎంపీపీ కారం లక్ష్మి స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని, ఎంపీడీవో ఫనీంద్ర చేతుల మీదుగా సోమవారం కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వరదలు రావడంతో మైదాన ప్రాంతం ప్రజలు మండలానికి రావడానికి నానా ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని శుద్ధ గూడెం గ్రామం నుండి పెద్ద మట్ట పల్లి గ్రామం వరకు రెండు కోట్లు మంజూరు చేపించామని, వరదలు వచ్చిన ఈ రహదారి వెంబటి మండలానికి రాకపోకలు జరుగుతాయని ప్రజలకు చాలా ఉపయోగంగా ఉంటుందని, సుమారు 20 గ్రామాల ప్రజలు ఈ రహదారి వెంబటి రేఖపల్లి కి ఆస్పత్రులకు బ్యాంకులకు నిత్యవసర సరుకులకు తాసిల్దార్ కార్యాలయానికి రావడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధి శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, పెద్దమట్టపల్లి ఎంపీటీసీ ప్రదీప్ కుమార్, సిపిఎం జిల్లా నాయకులు పూనెం. సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం. చిన్నబాబు, మండల నాయకులు పంకు. సత్తిబాబు, కె. సత్యనారాయణ, టిడిపి నాయకులు బుర్కా. కన్నారావు, సవలం. రాజేంద్రప్రసాద్, ఎన్ఆర్జిఈఎస్ ఏ పి ఓ, సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న యువకుడు అరెస్టు.

### బుల్లెట్ తో పాటు 34 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్న ఏలేశ్వరం పోలీస్ ప్రత్తిపాడు సిఐ బి సూర్య అప్పారావు వెల్లడి.





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఒక యువకుడుని అరెస్టు చేసినసంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. ఈ సంఘటన కీ సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రత్తిపాడు సి ఐ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఏలేశ్వరం పోలీసులకు అందిన సమాచారం మేరకు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయం లో సోమవారం సాయంత్రం పుగాజ్ హేందిఅనే యువకుడు తమిళనాడు రాష్ట్రానికి చెందిన ముల్లాయి నగర్ తాలూకా పెసరపూడి గ్రామానికి చిండినవాడు గా గుర్తించమన్నారు. కవి భారతి నగర్. చెన్నై అనువాడు గంజాయి కి బానిసై గంజాయి తాగుతూ మిగిలిన గంజాయిని అక్రమ రవాణా చేయుచు ఎక్కువ రేటుకు అమ్ముకుంటూ డబ్బులు సంపాదిస్తూ సోమవారం 34 కేజీలు గంజాయి ని అక్రమంగా తరలిసస్తుండగా ఏలేశ్వరం మండలం సి.రాయవరం గ్రామ పరిధిలో ఏలేరు కాలువ దగ్గరలో సత్తమ్మ తల్లి గుడి వద్ద నర్సీపట్నం రూట్ లో ఏలేశ్వరం పోలీసు అరెస్టు చేసారు . కాకినాడ జిల్లా ఎస్ పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల ప్రకారం జిల్లాలో గంజాయి అక్రమ వ్యాపారం రవాణా పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని సి ఐ తెలిపారు. దానిలో భాగంగా పెద్దాపురం సబ్ డివిజన్ ఎస్. డి.పి.ఓ.డి. శ్రీహరి రాజు ప్రత్యేక పర్యవేక్షణలో సోమవారం పై ముద్దాయిని ఏలేశ్వరం పోలీస్ అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఇదే విధంగా గంజాయి అక్రమ రవాణా వ్యాపారం అక్రమ రవాణా చేస్తున్న వారిపై ఎన్ డి పి ఎస్ చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని ఆయన హెచ్చరిక చేశారు. యువత గంజాయి కి బానిస అయి తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని గంజాయి త్రాగుతూ గంజాయి అమ్ముతున్న యువత కు ఈ కేసు ఒక హెచ్చరికని అలా చేసిన వారిపై ఎన్డిపిఎస్ చట్టప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. కావున యువత గంజాయి కీ దూరంగా ఉండాలని హెచ్చరించారు . జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గంజాయి ముద్దాయి అరెస్ట్ చేయడంలో కృషి చేసిన పెద్దాపురం సబ్ డివిజన్ ఎస్టిపిఓ డి. శ్రీహరి రాజు ప్రత్తిపాడు సిఐ బి. సూర్య అప్పారావు ని ఏలేశ్వరం ఎస్సై ఎన్.రామలింగేశ్వరరావు ని ఏలేశ్వరం పోలీస్ సిబ్బంది ఈ సందర్భంగా అభినందించారు.

## ఉచిత బస్సు రైలు ప్రయాణానికి తన వంతు ఆర్థిక సహాయం అందిస్తాను

### మాలాధారణ చేయటం శుభప్రదం - రూపాయి గురు స్వామి

ప్రజా భూమి, కామవరపుకోట



మాలాధారణ చేయటం శుభప్రదమని రూపాయి గురు స్వామి అన్నారు. స్థానిక వీరభద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీ వీరభద్ర స్వామి అన్నదాన కమిటీ ఫ్రెండ్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భిక్షా కార్యక్రమానికి అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రూపాయి గురు స్వామి మాట్లాడుతూ మాలాధారణ చేయాలనుకుని ఆర్థిక ఇబ్బందుల కారణంగా శబరిమలై వెళ్లలేని స్వాములకు తన వంతుగా ట్రైన్ టికెట్లు మరియు ఖర్చులు నిమిత్తం నగదు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే తూర్పు ఎడవెల్లి, పుట్లగట్లగూడెం స్వాములకు వచ్చే నెలలో శబరిమలైకు ఉచిత బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాలాధారణ చేసిన స్వాములకు అన్నదాన కమిటీ ఫ్రెండ్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో భిక్ష ఏర్పాటు చేయటం చాలా ఆదర్శనీయమన్నారు. సోమవారం 250 మంది స్వాములు బిక్ష స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కడిపి పాపారావు, బొల్లు సత్యనారాయణ (బిఎస్ఎన్), వీరమల్ల మధు, నందూరు ప్రభాకర్, గాదాపు మోహన్, మారం బుజ్జి, ముత్తంశెట్టి సాయి కృష్ణ, కానూరు బద్రి, కానూరు సతీష్, నందూరు భాను, కాకి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## "కోట " మండలంలో పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు

ప్రజా భూమి, కామవరపుకోట



కామవరపుకోట మండల పరిధిలో "పల్లె పండుగ – పంచాయతీ వారోత్సవాలు" కార్యక్రమం లో భాగముగా తడికలపూడి, వీరిశెట్టిగూడెం, ఆడమిల్లి, తాడిచెర్ల, కామవరపుకోట, ఉప్పలపాడు, రావికంపాడు గ్రామ పంచాయతీల యందు రోడ్ల నిర్మాణం కొరకు చింతలపూడి నియోజకవర్గ శాసన సభ్యులు సొంగ రోషన్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమమునకు .జడ్.పి.టి.సి కడిమి రమేష్గా , ఘంటా మురళీ రామకృష్ణ ,ఘంటా సుధీర్ బాబు ,కోనేరు సుబ్బారావు , మరియు గ్రామ పంచాయతీల సర్పంచ్లు, యం.పి.టి.సి సభ్యులు, ఇతర గౌరవ ప్రజా ప్రతినిధులు, ఇంచార్జ్ యం.పి.డి.ఓయన్.యన్.బి సత్యవేణి, విస్తరణాధికారి యం. సరళకుమారి , తహసీల్దార్ జి. ఎలిషా, ఇంచార్జ్ టి.ఆషిక్ షేక్. ఖాజావలి అందరూ మండల స్థాయి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా విజయదుర్గ అమ్మవారి గ్రామోత్సవం

ప్రజాభూమి శంఖవరం :



మండల కేంద్రం శంఖవరంలోని విజయదుర్గ అమ్మవారి గ్రామోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. స్థానిక కృష్ణాలయం వీధిలో గల విజయదుర్గ పీఠంలో కొలువైవున్న శ్రీ విజయదుర్గ అమ్మవారి సన్నిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలను పీఠం నిర్వాహకులు కారుకొండ శ్రీను, గంగా భవాని దంపతుల ఆధ్వర్యంలో గడిచిన తొమ్మిది రోజులుగా అంగరంగ వైభవంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా పీఠంలో ప్రతీ రోజు విశేష పూజలు చేయడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజయదుర్గ అమ్మవారికి ఈ ఏడాది పరిసర గ్రామాల నుంచి ముత్తైదువులు సారె తెచ్చి, తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల్లో చివరి రోజైన శనివారం విజయదుర్గ అమ్మవారి ఉత్సవమూర్తిని గుర్రపు వాహనంపై ఆశీనులు గావించి, కోలాటం బృంధాల నాట్యాలు, మేళ తాళాలు, మిరుమిట్లు గొలిపే బాణాసంచా కాల్పులతోనూ, భక్తులు భారీ ఎత్తున తరలిరాగా గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం విజయదుర్గ అమ్మవారు పీఠంకు చేరుకున్నారు. కార్యక్రమంలో విజయదుర్గ యూత్ సభ్యులు, కృష్ణాలయం వీధి ప్రజలు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## సంక్షేమం..అభివృద్ధి సమపాళ్లల్లో తీసుకెళ్లడమే పల్లె పండుగ లక్ష్యంఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమానికి కాకినాడ పార్లమెంట్ సభ్యుల తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, స్థానిక శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ శ్రీకారం చుట్టారు. నియోజవర్గంలో మొదట గోకవరం మండలంలో పలుచోట్ల సిసి రోడ్లకు, డ్రైనేజీలకు శంకుస్థాపన చేశారు.కామరాజుపేట కొత్తపల్లి గోకవరం కృష్ణుని పాలెం మల్లవరం గ్రామాలలో పలు సిసి రోడ్లకుడ్రైనేజ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గోకవరం మండలానికి 10 కోట్ల 75 లక్షల రూపాయలు నిధులు తీసుకురావడం జరిగిందని కామరాజుపేటకు 70 లక్షలతో 6 సి సి రోడ్డు, కొత్తపల్లిలో ఐదు సిసి రోడ్లకు గాను 50 లక్షలు, కృష్ణుని పాలెం లో రెండు సిసి రోడ్డు మరియు డ్రైన్ 60 లక్షలు,గోకవరం10సి సి రోడ్లు గాను 2 కోట్ల 50 లక్షలతో సుమారు పది రోడ్డు సిసి రోడ్లకు, మల్లవరం గ్రామం 40 లక్షలతో రెండు సిసి రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గతంలో తడికొండకు 3 కోట్ల 75 లక్షలతో కలిపి మొత్తం 10 కోట్ల 70 లక్షల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు.కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమపాళ్లలో తీసుకు పోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## కోటనందూరు పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ అకస్మిక తనిఖీ

### పని తరుపై శ్రీ విక్రాంత్ పాటిల్ సంతృప్తి

ప్రజా భూమి కోటనందూరు





జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ సందర్శించారు.పోలీసు స్టేషన్ కు సంబందించిన అన్ని రికార్డులను పరిశీలించిన ఎస్పీ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. న్యాయంకోసం వచ్చే పిర్యాదు దారులపై మరింత మర్యాదపూర్వకంగా వ్యవహరించి జవాబుదారీగా ఉండేలా వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆయన స్థానిక పోలీసులకు దిశానిర్దేశం చేశారు.రూరల్ సీఐ చెన్నకేశవ రావు, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ టి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కోలంకలో వైభవంగా ముగిసిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు!

### 30 వసంతాలు పూర్తి చేసుకున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు.

### బారీ అన్నదాన సమారాధన.

ప్రజాభూమి, రామచంద్రపురం



దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా విజయ దశమి మహా పర్వదినాన్ని పురస్కరించుకుని కాజులూరు మండలం కోలంకలో శ్రీదుర్గాదేవి అమ్మవారు ఆలయంలో గ్రామానికి చెందిన జనసేన మండల అధ్యక్షులు బొండావెంకన్న దంపతులు కుటుంబ సమేతంగా వచ్చి దుర్గా దేవి పూజలు నిర్వహించారు.బొండా వారి వీధిలో గత 30 సంవత్సరాల క్రితం దేవి నవరాత్రులకు శ్రీ కారం చుట్టారు.అనంతరం కాలక్రమేణ

కోలంకలో యానాం – ద్రాక్షారామం ప్రదానం రహదారి పక్కనే పంచాయితీ ఎదురుగా ఉన్న స్థలం కొని గుడి నిర్మించడం నిర్మించారు నాటినుండి ఇక్కడే దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.ఇందులో బాగంగా ఆలయ పండితులు వెంకన్న కుటుంబ సభ్యులుతో పాటు గ్రామానికి చెందిన అనేక మంది భక్తులకు పూజలు చేయించారు. ఉదయం నుండి విశేష పూజలు నిర్వహించారు.రాజరాజేశ్వరి దేవిగా పూజించిన అమ్మవారి మూర్తిని గ్రామంలో ఊరేగించారు దీంతో దేవి నవరాత్రి ఉత్సవాలు ముగిసాయి.ఈసందర్బంగా సోమవారం గ్రామంలో భక్తులకు బారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగిందని జనసేననేత బొండా వెంకన్న తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భవానీలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన వెలుగు ఏపిఎం ప్రశాంతి



ప్రజాభూమి జగ్గంపేట

స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసిన జగ్గంపేట వెలుగు ఎపిఎం ప్రశాంతి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామర్లకోట నుండి జగ్గంపేటకు బదిలీపై ఏపీఎంగా వచ్చానని మర్యాదపూర్వంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కలవడం జరిగిందని తెలియజేశారు. వెలుగు సిబ్బంది చైతన్య, రామకృష్ణ, కన్నబ్బాయి, రాజయ్య దొర, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కోడి పందెం రాయులను అరెస్టు చేసిన జగ్గంపేట పోలీసులు



ప్రజా భూమి జగ్గంపేట

కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామ శివారున రహస్యంగా కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావుకు వచ్చిన సమాచారం మేరకు సోమవారం ఎస్సై తన సిబ్బందితో దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో ఇద్దరు పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రెండు కోడిపుంజులు, రెండు కోడి కత్తులు, ఒక వెయ్యి 50 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.. వీరిపై కేసు నమోదు చేశామన్నారు

## రౌతులపూడి లో పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ



ప్రజా భూమి రౌతులపూడి

పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం లో భాగంగా ఈరోజు రౌతులపూడి మండలం దిగువ శివాడ, గంగవరం, బలరాంపురం గ్రామాల్లో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శ్రీమతివరుపుల సత్యప్రభ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పల్లెలను నిర్లక్ష్యం చేసి,పంచాయతీ లను పూర్తిగా నిర్వీర్యం చేసింది అన్నారు.పంచాయతీలకు నిధులు విధులు లేకుండా చేసి, సర్పంచ్‌లను కేవలం ఉత్సవ విగ్రహాలుగా మిగిల్చింది అన్నారు.రాష్ట్రంలో ఎన్ డి ఎ కూటమి అధికారం లోకి వచ్చిన తర్వాత పల్లెలు అభివృద్దే ప్రధాన లక్ష్యంగా అడుగులు వేస్తుంది అన్నారురోడ్లు,పశువుల షెడ్లు, ఇంకుడు గుంటలు నిర్మాణం వంటి అభివృద్ధి పనులను నియోజకవర్గం లో వేగవంతం గా పూర్తి చేస్తాం అన్నారు. కార్యక్రమం లో ఎన్ డి ఎ శ్రేణులు, అధికారులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

## ప్రతిపాడు నియోజకవర్గంలో ఘనంగా పల్లె పండుగ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ




ప్రజా భూమి ప్రతిపాడు

పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం లో భాగంగా సోమవారం ప్రత్తిపాడు మండలం ఏలూరు ,చిన శంకర్లపూడి, పెద శంకర్లపూడి గ్రామాల్లో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పల్లెలను నిర్లక్ష్యం చేసి,పంచాయతీ లను పూర్తిగా నిర్వీర్యం చేసింది అన్నారు.పంచాయతీలకు నిధులు విధులు లేకుండా చేసి, సర్పంచ్ లను కేవలం ఉత్సవ విగ్రహాలుగా మిగిల్చింది అన్నారు. రాష్ట్రంలో ఎన్ డి ఎ కూటమి అధికారం లోకి వచ్చిన తర్వాత పల్లెలు అభివృద్దే ప్రధాన లక్ష్యం గా అడుగులు వేస్తుంది అన్నారురోడ్లు,పశువుల షెడ్లు, ఇంకుడు గుంటలు నిర్మాణం వంటి అభివృద్ధి పనులను నియోజకవర్గం లో వేగవంతం గా పూర్తి చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ బాద్యులు వరుపుల తమ్మయ్య బాబు, ఎన్ డి ఎ శ్రేణులు, అధికారులు పాల్గొన్నారు.

## సాయం చేసే ఔదార్యాన్ని చాటుకున్న గాది కొండబాబు



ప్రజాభూమి శంఖవరం :

స్నేహితుడి కుమార్తెకు చదువుకు తన వంతు సాయం చేసి మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు గాది కొండబాబు. శంఖవరంలో గల జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో చదువుకున్న కొండబాబు వ్యాపార రీత్యా హైదరాబాద్ లో స్థిరపడ్డారు. కొండబాబు తనయుడు సాయి వెంకట శ్రీ అభినవ్ జన్మదినం పురస్కరించుకుని తన బాల్య మిత్రుడు మైనం రామకృష్ణ కుమార్తె చక్రదర్శినికి చదువు నిమిత్తం పదివేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ సహాయాన్ని తన తోటి స్నేహితులు దాసరి శ్రీనివాసరావు, కుసుమంచి లక్ష్మణరావు, శంఖవరం లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు బొండా జగదీష్ ల చేతుల మీదుగా చక్రదర్శినికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బొండా జగదీష్ మాట్లాడుతూ గాది కొండబాబు వ్యాపార నిర్వహణే కాకుండా సామాజిక పురోగతికి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం ఏర్పడకుండా ప్రతి ఒక్కరికి సాయం చేసే మనసు ఉండాలన్నారు. తనతో చదువుకున్న తోటి విద్యార్థులు గాది కొండబాబు కు అభినందనలు తెలిపారు.

## గోకవరం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం



ప్రజా భూమి జగ్గంపేట

పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం గోకవరం గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు 2 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తో కలిసి శంకుస్థాపన చేసిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మల పల్లి రమేష్. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు

## ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం దొరికినప్పుడే నిజమైన స్వతంత్రం అన్నఎన్టీఆర్ నినాదం

### కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట

అన్న నందమూరి తారక రామారావు గారి స్ఫూర్తితో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తిన్నప్పుడే నిజమైన స్వతంత్రం వచ్చినట్టని అన్న ఎన్టీఆర్ నినాదం అని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. రెండు సంవత్సరాలుగా జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద దాతల సహకారంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ ఈ



సోమవారం గండేపల్లి మండలం ఎన్ టి రాజా పురం గ్రామానికి చెందిన కీర్తిశేషులు పరిమి వీర్రాజు అన్నపూర్ణ దంపతుల కుమారుడు పరిమి నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో నిర్వహించిన అన్న క్యాంటీన్ ను ప్రారంభించి పేదలకు అన్నదానం చేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలుగువారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయుడని ఆయన స్ఫూర్తితో దేశ విదేశాల నుండి కూడా ఈ అన్న క్యాంటీన్ కు సహకరిస్తున్న దాతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఈరోజు పరిమి నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో ఈ అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, పోతుల మోహనరావు, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, కుంచె రాజా, కోర్పు సాయి తేజ, జీను మణి బాబు, బుర్రి సత్తిబాబు, వేములకొండ జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యమ్మ సుపరిపాలనకు ఆకర్షితులవుతున్న విపక్ష కార్యకర్తలు

### యనమల సమక్షంలో టీడీపీలోకి చేరికలు

ప్రజా భూమి తుని

దివ్యమ్మ వంద రోజులు పాలన చూసిన విపక్ష పార్టీ బిత్తర పోతుంది.నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా అవసరాలను నెరవేరుస్తూ పల్లె ప్రగతికి బాటలు పరుస్తున్న ఎమ్మెల్యే యనమల దివ్య నాయకత్వం పదికాలాలు పాటు ఉండాలని,అందులో మేమూ ఉండాలని ఆకాంక్షిస్తున్న గ్రామస్థాయి నాయకగణం సైకిలెక్కేందుకు ముందుకు వస్తున్నారు.ఇందులో భాగంగా ఇవాళ తుని మండలం టి.తిమ్మాపురం గ్రామానికి చెందిన పలువురు టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడి సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు.గ్రామ సీనియర్ నాయకులు కాపారపు అబ్బులు,అత్తి అచ్యుత రావు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.యనమల దివ్య నాయకత్వంపై పరిపూర్ణమైన విశ్వాసంతో ముందుకు వచ్చిన వారికి టీడీపీ పోలిట్



బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పసుపు కండువాలు కప్పి తెలుగు దేశం పార్టీలోకి ఆహ్వానించారు

## ప్రజా సమస్యలను పరిష్కరించండి : సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం జె. అన్నవరం, తిరుమాలి గ్రామాల లో మూడు ప్రజా సమస్యలపై ఏలేశ్వరంలో మండల్ తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఎం ఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఏలేశ్వరం మండలం జె. అన్నవరం గ్రామం లో సర్వే నెంబర్ 256 లో ఏ 4. 08 సెంట్లు సర్వేనెం.246. లో 3.95 సెంట్లు సర్వేనెం.246-2 లో 10.0 సెంట్లు. కలసి మొత్తం 9 ఎకరాల 9 సెంట్లు. సీలింగ్ ప్రభుత్వ భూమిని వలసవచ్చిన భూస్వామి మాజేటి జగన్మోహన్రావు ఆక్రమణలో తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి అనుభవిస్తున్న క్రమంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు2022. ఆర్డర్ లోఆ భూమి ని సర్వే చేసి జె. అన్నవరం లోని 36 మంది పేదలకు ఇవ్వమనిఆదేశాలు ఇచ్చారన్నారు. కానీ రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వైఖరి కారణం తో కాలయాపన జరుగుతుంది. జె. అన్నవరంలో మరో వలస భూస్వామి యార్లగడ్డ సత్యనారాయణ చౌదరి ఆక్రమణలో ఉన్న సర్వే నెంబర్.242,243,244, 245.లలో మొత్తం 26.60సెంట్లు గయ్యాలు భూమిని ఆక్రమించి తన సొంత భూమిలో కలుపుకుని ఒక సంస్థ పేరు పెట్టి ఏర్పాటు చేసి వాళ్ళ కుటుంబల సభ్యుల పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకుని కోర్టు ఆర్డర్ ను చూపిస్తూ భూమిని అనుభవిస్తూ అమ్మకానికి సిద్ధం చేసారన్నారు. కావున తక్షణం రెవిన్యూ రికార్డులలో వాళ్ల పేర్లను రద్దుచేసి స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని ఏలేశ్వరంలో మరో భూస్వామి వాగు గుణేశ్వరరావు తండ్రి ఇచ్చిన భూదాన భూమిని బినామి పేర్లు ఈ ప్రాంతంలో లేనివారిని పెట్టి భూస్వామే ఆ భూమిని 11 ఎకరాల భూమి సుమారు శిస్తూ కు ఇచ్చుకొని అనుభవిస్తా ఉంటే ఈ విషయం తిరుమలి గ్రామం దళితులు భూదాన బోర్డు కి తెలియ పరచగా వారు పేర్లను రద్దుచేసి దళితులకు బీసీలకు ఓ.సీ లకు పట్టాలు భూదాన బోర్డు ఇవ్వడం జరిగిందన్నారు.కానీ రెవెన్యూ అధికారులు త్వరి తగతిని సమస్యను




పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారు. ఈ మూడు సమస్యల మీద సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా నాయకత్వంలో ఏలేశ్వరం మండల్ తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగిందని ఆ పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు తెలిపారు. ప్రజలకు దక్కవలసిన భూమి హైకోర్టు ఆర్డర్ ఇచ్చి వెంటనేరెవిన్యూ అధికారులు సర్వే చేసి నిజాలు వెలికి తీసి పేదలకు ఆ భూమి ని అప్పచెప్పాలని రెవెన్యూ అధికారులకుఆదేశించినా వారు నిర్లక్ష్యం చేస్తూ కాలయాపనతో భూస్వాములకు కొమ్ము కాస్తున్నారని గణేశ్వరరావు ఆరోపించారు. తక్షణం ఈ భూములను పేదలకు పంచే వరకు పోరాడుతామని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా మహిళా కార్యకర్తలు నాయకులు సోమల కుశల మసిరపు రాజారావు కందుల క్రాంతి కుమార్ దొమ్మేటి లక్ష్మి పారిపల్లి అ రజ్జమ్మ గుమ్మడి పాదాలమ్మ. గోనాపు వరాలక్ష్మి పందిరి ధర్మరాజు పాక లోవ బాబు ఎద్దు అర్జునుడు పాకాల వెంకట లక్ష్మి. తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మల్లిశాల పదవ తరగతి 2007 పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మండలం, మల్లిసాల గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2007 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సమావేశం ఘనంగా జరిగింది. ముందుగా పాఠాలు బోధించిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు వేదిక మీద పూర్వ విద్యార్థులు సన్మానం చేసి ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ మల్లిశాల హైస్కూల్ గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు అందరు సహకారంతో పాఠశాల అభివృద్ధి చెందిందని అన్నారు. విశాలమైన ఆటస్థలం, పచ్చధనం, చల్లని వాతావరణం కలిగిన మల్లిశాల పాఠశాలకు వెంగయమ్మపురం, తిరుమలయపాలెం, జగన్నాధపురం, సూది కొండ, కామరాజుపేట, కొత్తపల్లి గ్రామాలు నుండి వచ్చి విద్యార్థులు విద్యను అభ్యసించారు అన్నారు. పాఠశాల అభివృద్ధికి నేటి తరం కృషి చేయాలన్నారు. నేటితరం విద్యార్థిని విద్యార్థులకు క్రమశిక్షణ మంచి లక్షణాలు విలువలతో పెంచాలని విజ్ఞప్తి చేశారు. విద్యారంగంలో పాఠాలు బోధించే ఉపాధ్యాయుల సంఖ్య తగ్గిపోతుంది అని మీ పిల్లలను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. 17 సంవత్సరాల తర్వాత కలిసిన మిత్రులందరూ ఉత్సాహంగా సాయంత్రం వరకు గడిపారు. ఈ కార్యక్రమంలో తాతారావు




మాస్టర్, సుబ్బయ్య మాస్టారు, కనకవల్లి మేడం, తాతాజీ మాస్టారు, చక్రధర్ మాస్టారు, సతీష్ మాస్టర్, ఆంజనేయులు మాస్టారు, అచ్యుత్ మాస్టర్, డి.వి.డి మాస్టర్ 17 సంవత్సరాల తర్వాత కూడా గుర్తుపెట్టుకుని పిలిచి ఎంత ఘనంగా కార్యక్రమం నిర్వహించిన పూర్వ విద్యార్థులకు లకు అభినందనలు తెలియజేశారు.

పదవ తరగతి పూర్వ విద్యార్థులు తొట్టిపూడి రాజా, మిరియాల బద్రి, గజ్జి సురేష్ కుమార్, చింత రాజశేఖర్, చింత శ్రీధర్, దుక్క శివ, సత్తిబాబు, కర్రి పూర్ణ అంబిక, అంకం దేవి, మంగా తయారు, పద్మాలత, రమాదేవి, ప్రశాంత్, సతీష్, మణికంఠ, అర్జున్, శివాజీ, విజయ్ బాబు, దేవి తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండండి : తుని ఎమ్మెల్యే యనమల దివ్య

ప్రజా భూమి తుని

బంగాళా ఖాతంలో ఏర్పడ్డ తుపాన్ ప్రభావంతో తుని నియోజకవర్గంలో కూడ విస్తారంగా వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున ఎమ్మెల్యే యనమల దివ్య అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసారు.ఎలాంటి విపత్తును ఎదుర్కొనేందుకు సర్వం సిద్ధం గా ఉండాలని,ప్రజలు కూడ అధికార యంత్రాంగం సూచనలు పాటించాలని ఆమె కోరారు.ఇప్పటికే తాండవ,పంపా జలాశయాలు నిండుకుండలా తొణికిసలాడుతున్నాయని,రైన్ ఫాల్ ను బట్టి నీటిమట్టాలను రేయింబవళ్ళు పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశించారు.భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నందున వాగులు వంకలు పొంగి ప్రవహించే అవకాశాలున్నందున గెడ్డలు దాటి



ముందు నీటి ప్రవాహం చూసుకోవాలన్నారు. చెరువులకు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు. అవసరమయితే లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చూసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు

## పిఠాపురం ఉప్పాడ బస్టాండ్ లో రిక్షా కార్మికుల ధర్నా

### మైనర్ బాలికపై అత్యాచారం పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం టౌన్ లోఈరోజు పిఠాపురం ఉప్పాడ బస్టాండ్ సెంటర్లో రిక్షా కార్మికుల అందరూ సిఐటియు రిక్షా కార్మికుల సంఘం యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఇటీవల మాదాపురం రోడ్ లో మైనర్ బాలికపై అత్యాచార చేసిన వ్యక్తిని శిక్షించాలని కోరుతూ ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు రిక్షా కార్మిక సంఘం నాయకులు, కే చిన్న ,పి సత్యనారాయణ ,మాట్లాడుతూ ఈనెల నాలుగో తేదీన మైనరు బాలికను ఆటోలో అపకహరించి మాదాపురం రోడ్డులో గల డంపింగ్ యార్డ్ లోకి తీసుకుని వెళ్లి డి జాను అనే వ్యక్తి మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కఠినంగా శిక్షించాలని అలాగే అతనికి సహకరించిన సుబ్బలక్ష్మి నీ వ్యక్తిని కూడా న్యాయస్థానం కఠినంగా శిక్షలు వేయాలని అలాగే బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాలికకు మెరుగైన వైద్యం చేయించాలని ప్రధాన కోడలిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా ఉండాలంటే శిక్షలు కఠినంగా అమలు చేయాలని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు నాగేశ్వరరావు ఎస్. సత్తిబాబు. వి వెంకట్రావు .కొల్లు రాజబాబు. లోవరాజు. రాజారావు. వీరబాబు. మణికంఠ. భవాని . సూర్యనారాయణ. డి సత్యనారాయణ .గోపి. అప్పారావు. తదితరులు పాల్గొన్నారు

## మందపల్లి లంక భూములు పై సెక్షన్ 22/ఎ ను తొలగించండి.. కొత్తపేట ఆర్డీవోకు రైతులు వినతి.

ప్రజా భూమి కొత్తపేట



కొత్తపేట మండల పరిధిలోని కొత్తపేట మందపల్లి కేదార్లంక లంక భూములు పై ఉన్న 22/ఎ సెక్షన్ తొలగించాలని కోరుతూ కంఠంశెట్టి శ్రీను ఆధ్వర్యంలో గుబ్బల మూర్తి లంక భూమల రైతులు కొత్తపేట ఆర్డీవో కార్యాలయం నందు జరిగిన గ్రీవెన్స్ లో వినతిపత్రం సమర్పించారు. సెక్షన్ 22 / ఎ వలన లంక భూమి రైతులకు ఇబ్బంది కరంగా ఉందని రైతులకు ఎంతో నష్టం కలిగిస్తుందని ఆర్డీవో కు తెలియజేశారు. ఎన్నో సంవత్సరాలుగా తమ స్వాధీనంలో ఉన్న జిరాయితీ భూములకు రిజిస్ట్రేషన్ లావాదేవిలు జరగడం లేదని తెలిపారు. గత రెండు సంవత్సరముల వరకు ఎటువంటి ఇబ్బంది లేదని సెక్షన్ 22 /ఎ చేర్చినప్పటినుండి బ్యాంకు లలో రుణాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు అందటం లేదు. రైతులకు ఎటువంటి లబ్ధి చేకూరడం లేదు. ఈ భూములన్నీ చిన్న కారు రైతులు చెందినవే కావడంతో వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆర్డీవో పి.శ్రీకర్ వద్ద రైతులు వాపోయారు. కనుక తక్షణమే సెక్షన్ 22/ఎ తొలగించి రైతులను ఆదుకోవాల్సిందిగా కంఠంశెట్టి శ్రీనివాస్ గుబ్బల మూర్తి ఆర్డీవో పి.శ్రీకర్ ను కోరారు. ఈ మేరకు మందపల్లి, కొత్తపేట, కేదార్లంక మూడు గ్రామాలకు చెందిన రైతులు వినతిపత్రం అందించారు

## నేడు పిజిఆర్ఎస్ లో 120 అర్జీలు

### డి ఆర్వో జి నరసింహులు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి 120 అర్జీలను స్వీకరించడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు తెలిపారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం టూరిజం రీజినల్ డైరెక్టర్ బి స్వామి నాయుడుతో కలిసి అర్జిలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన సమస్యల పట్ల క్షేత్రస్థాయి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చి పరిష్కారం చేసే దిశగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ సంబంధిత అంశాలపై ఆర్డీవోలు సంబంధిత మండల తాసిల్దారులకు దిశా నిర్దేశం చేయాలని తెలిపారు. రెవెన్యూ 47 , వ్యవసాయ శాఖ 22 , పోలీసు 15 , పంచాయతీ రాజ్ 9 , ఇతర శాఖలకు సంబంధించిన 27 అర్జీలు స్వీకరించినట్లు తెలియ చేశారు.

## మృతుని కుటుంబానికి మంత్రి సుభాష్ పరామర్శ!

ప్రజాభూమి, రామచంద్రపురం.



ఇటీవల మృతి చెందిన దేవరపల్లి శ్రీనివాస్ కుటుంబాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. ఈమేరకు సోమవారం ఆయన కె.గంగవరం మండలం సత్యవాడ గ్రామానికి వెళ్ళి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. మంత్రి సుభాష్ వెంట పలువురు కూటమి నేతలు ఉన్నారు.

## శ్రీ గణపతి హెూమంలో పాల్గొన్న మంత్రి సుభాష్ తండ్రి సత్యం!

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఏర్పాటు చేసిన శ్రీ గణపతి హెూమం కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం పాల్గొన్నారు. పట్టణానికి చెందిన సీనియర్ టిడిపి నేత ఓబిలినేని లక్ష్మణరావు చౌదరి (నెంబరు:1 బాబు) ,స్వగృహము నందు శ్రీలక్ష్మీ గణపతి హెూమంలో చేయించారు. దీంతో చౌదరి ఆహ్వానం మేరకు వాసంశెట్టి సత్యం వెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈయన వెంట కూటమి నాయకులు గొల్లపల్లి కృష్ణ ,అంకం శ్రీనివాస్ , తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను ప్రభుత్వపరంగా అన్నివిధాలా ఆదుకుంటాం!



### మంత్రి వాసంశెట్టి సుభాష్.

ప్రజాభూమి,రామచంద్రపురం

గోదావరిలో గల్లంతైన మృతిచెందిన మృతుల కుటుంబాలను ప్రభుత్వపరంగా అన్నివిధాలా ఆదుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈమేరకు సోమవారం ఆయన రామచంద్రపురం మండలం రావి చెరువు గ్రామంలో కోటిపల్లి గోదావరిలో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించి ఆకుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా అన్నివిదాలా ఆదుకుంటుందని వారికి రావాల్సిన ఎక్స్ గ్రేషియా తోందరగి వచ్చేలా చూస్తానని మంత్రి హామీ ఇచ్చారు. చిన్నవయసులోనే ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరం అని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. ఇదిఇలాఉండగాదుర్గాదేవి విగ్రహం నిమజ్జనం సందర్భంగా గోదావరిలో ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. ఈ సంఘటన కె.గంగవరం మండలం కోటిపల్లి వద్ద ఆదివారం చోటుచేసుకుంది. కె.గంగవరం మండలం రావిచెరువు గ్రామానికి చెందిన మేడిశెట్టి వీర బ్రహ్మం, నరాల వేదమూర్తితో పాటు మరికొందరు కోటిపల్లి వద్ద గోదావరిలో దుర్గాదేవి విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు వీర బ్రహ్మం, వేదమూర్తి గోదావరిలో మునిగి గల్లంతయ్యారు. దీంతో సోమవారం ఆ ఇద్దరి మృతదేహాలు లభ్యం కావడంతో రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించారు. దీంతో మంత్రి సుభాష్ రావిచెరువు వెళ్లి మృతుల కుటుంబాలను పరావ ర్శించారు.



## జిల్లాలో నూతన మద్యం పాలసీ ప్రకారం లాటరీ పద్ధతిలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ప్రారంభించాం.

### - జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లా పరిధిలో నూతన మద్యం పాలసీ 2024-2026 ప్రకారం లాటరీ పద్ధతిలో షాపు లకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.

స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రం ప్రాంగణంలో సోమవారం ఉదయం నుంచి మద్యం దుకాణాల లాటరీ పద్ధతిని కలెక్టరు ప్రశాంతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మీడియాతో మాట్లాడుతూ, తూర్పు గోదావరి జిల్లాలో ప్రభుత్వం ప్రకటించిన మద్యం నూతన పాలసీ విధానంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులని లాటరీ పద్ధతిలో ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకం చేపట్టటం జరుగుతున్నట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్ధతిలో ప్రక్రియని నిర్వహిస్తున్నట్లు కలెక్టరు తెలిపారు. జిల్లా పరిధిలో 125 షాపులు కోసం అభ్యర్థులు చేసుకున్న 4384 దరఖాస్తులు రాష్ట్రంలో మూడోవ స్థానంలో జిల్లా నిలిచిందని, సగటున ఒక్కో షాపు కోసం 35 దరఖాస్తులు వెయ్యడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ అనుసరించి తొలుత రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలోని షాపుల లాటరీ ప్రక్రియ ప్రారంభం చేశామన్నారు. తదుపరి మండలాలు , మున్సిపాలిటీ వారీగా అక్షర క్రమంలో మండలాల వారీగా లాటరీ



పద్ధతిలో షాపులు కేటాయింపు జరపనున్నట్లు పేర్కొన్నారు. లాటరీ పద్ధతిలో మొదటి వ్యక్తి కేటాయింపు జరపడంతో పాటుగా నిర్ణీతకాలవ్యవధిలో ఫీజ్ చెల్లించని యెడల తదుపరి మరో ఇద్దరు పేర్లని కూడా లాటరీ పద్ధతిలో ఎంపిక చేసిన రిజర్వ్ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ఎక్సైజ్ , రెవిన్యూ పోలీసులు అధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యడం, దరఖాస్తు చేసుకున్న వ్యక్తుల మాత్రమే లోపలికి అనుమతిస్తున్నట్లు కలెక్టరు ప్రశాంతి పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు షాపులు వారీగా బిడ్స్ వేసిన వారికి ఒక నెంబర్ కేటాయించి,
టోకెన్ జారీ చేసి, వారిని మాత్రమే హాల్ లోకి అనుమతిస్తూ, తదుపరి వారీ సమక్షం టోకెన్ నెంబర్ లని డ్రాప్ బాక్స్ లో వేసి, డ్రా చెయ్యడం జరిగిందని తెలిపారు. లాటరీ పద్ధతిని పర్యవేక్షణా కోసం జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జిల్లా మద్యం అబ్కారీ అధికారి సి హెచ్ లావణ్య , ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపాలెంలో అంగరంగ వైభవంగా ఏనుగుల సంబరం!

**తెలగా, వెలమ, సంఘాల ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహణ. జూలై పద్మశాలీల సంఘం ఆధ్వర్యంలోనూ మరో సంభరం**

ప్రజాభూమి, రామచంద్రపురం.

శరన్నవరాత్రుల్లో భాగంగా విజయదశమి రోజున గొల్లపాలెంలో తెలగా బేతాళ సంఘం (కాపు) , ఆది వెలమ బేతాళ సంఘాల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కన్నుల పండుగగా ఏనుగుల సంబరం కార్యక్రమం జరిగింది. ఆయా సంఘాల ఆధ్వర్యంలో సుమారు 100 సంవత్సరాల పైబడి నిరాటంకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు ఆదివారం విజయదశమి రోజున మేళ తాళాలు, గారిడి నృత్యాలు ,కోయడాన్సులు,పలు సాంస్కృతి కార్యక్రమాలతో ఆయా సంఘాల ఆధ్వర్యంలో భారీ జనసందోహం మధ్య ఈ ఉత్సవాలు జరుగుతాయి విజయదశమి కి వారం రోజుల ముందు గ్రామంలో సంఘం సభ్యులు ఆధ్వర్యంలో ఆయుధపూజ చేసి (కత్తులు కడిగి) వారంరోజుల పాటు పూజలు నిర్వహించారు. అనంతరం విజయ దశమి రోజున బేతాళ మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా ఉదయం వెలమ బేతాళ సంఘం ఆధ్వర్యంలో సుందరంగా తీర్చిదిద్దిన



ఏనుగుని వాహనం పై గ్రామంలో ఊరేగించారు. అలాగే సాయంత్రం తెలగా సంఘం (కాపు)ఆధ్వర్యంలో భారీఎత్తున మెరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలంకరణతో సుందరంగా అలంకరించిన పెద్ద ఏనుగుని ట్రాక్టరుపై ఎక్కించి గ్రామ పురవీధుల్లో వేలాదిమంది భక్తులు తో పాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ తెల్లవారుజాము వరకూ సంఘం ఆధ్వర్యంలో బారీ పోలీసు బందోబస్తు మధ్య అత్యంత వైభవంగా కన్నుల పండుగగా ఈ ఏనుగుల సంబరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గొల్లపాలెం పోలీసు బందోబస్తు నిర్వహించారు. కాకినాడ-కోప్రదానరహదారి కావడంతో ట్రాఫిక్ విషయంలో పోలీసులు ప్రత్యేక దృష్టి



సారించారు. కాగా అలాగే ఇదే గ్రామంలో పద్మశాలీల సంఘం ఆధ్వర్యంలో మహార్నవమి మొదలుకొని భావన ఋషి బద్రావతి లను మార్కండేయ వంశీయులు మార్కండేయ వంశీయులు ఆధ్వర్యంలో వివిధ పందు సూలం కత్తి ఆయుధయాలతో గ్రామములో ఊరేగింపు కార్యక్రమం జరిగింది సుమారు వంద సంవత్సరాలు పైబడి జరుగుతూంటుంది కార్యక్రమం పద్మశాలి కులస్తులు ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటారు అయితే గ్రామంలో ఏనుగుల సంబరం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈకార్యక్రమాలు బ్రిటిష్ కాలం నుండి అనాదిగా కొనసాగుతున్నట్లు గ్రామంలోపూర్వీకులు, సంఘ సభ్యులు పలువురు ఈ సందర్భంగా తెలియజేశారు .

## ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు వెళదాం

### డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు.

ప్రజాభూమి, రామచంద్రపురం.

గ్రామస్థాయిలో అలయన్స్ సేవలు పెంచాలని ,వి ఎం రావు ప్రజలకు అవసరమైన మరిన్ని సేవలు చేయాలని, పేదవారికి అందుబాటులో సేవలు వినియోగించాలని చెప్పి అలయన్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడివెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక కాస్మోపాలిటన్ క్లబ్ నందు అలియన్స్ క్లబ్ ఆఫ్ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నూతన ఎల్ఎంఎఫ్ క్లబ్ గా అలయన్స్ క్లబ్ శ్రీ పద్మా రామ్ ప్రతిష్టాపన మహెూత్సవానికి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు ముఖ్యఅతిథిగా గవర్నర్ వనం శ్రీనివాసరావు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పూర్వ అంతర్జాతీయ అధ్యక్షులు ఎలై విఎం రావు జ్యోతి ప్రజ్వలనతో సభ ప్రారంభమైంది అలై పెంకె శివకుమార్ అధ్యక్షునిగా లైన్ లో ఉండు తెల్లగా వీరభద్ర రావు కార్యదర్శిగా ను వరప్రసాద్ కోశాధికారిగాను ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ముఖ్యఅతిథిగా గవర్నర్ వనం శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవిత కాలపు సభ్యత్వం కలిగిన సభ్యుల్ని చేర్పించడం నాకు చాలా ఆనందంగా ఉందని మరింత మందిని అంటే మన జిల్లా 106 నెంబర్ వరకు 106 మంది సభ్యుల్ని చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నట్టు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక అంతర్జాతీయ పూర్వ అధ్యక్షులు ఎల్ఐవి రావు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కూడా మరిన్ని సేవలు విస్తరింప చేయాలని ఢిల్లీ హెడ్ ఆఫీస్ గా మన కార్యక్రమాలు జరుగుతున్నాయని భారత దేశంలో స్థాపించబడిన ఈ సంస్థ విదేశాలకు విస్తరిస్తుందని చెప్పారు . ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ అధ్యక్షులు బాలచంద్రన్ ప్రకటించిన అంబాసిడర్ ఆఫ్ గుడ్ విల్ అవార్డు మరియు గ్రోత్ అచీవ్మెంట్ అవార్డులను గవర్నర్ శ్రీనివాస్ కు అందజేశారు.



తదుపరి అర్ధ సంవత్సర అవార్డు ఫంక్షన్ గవర్నర్ శ్రీనివాస్ అధ్యక్షతన అలన్ ఎం వి రావు ముఖ్యఅతిథిగా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈ ఆరు నెలల నుంచి కష్టపడిన క్లబ్ సభ్యులకు వివిధ పాదాల్లో ఉన్నవారికి సర్వీస్ అవార్డుసు అలాగే బెస్ట్ సపోర్ట్ అవార్డ్స్ ని గవర్నర్ అందర్నీ దుస్సాలువా తో వద్ద సత్కరించి ఈ అవార్డులను అందించడం జరిగింది. ఇంటర్నేషనల్ డైరెక్టర్ అలై



మాటూరు శిరీష,పూర్వ గవర్నర్ సౌత్ మల్టిపుల్ కౌన్సిల్ ఏపీ సెక్రటరీ వరలక్ష్మి,ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ కొయ్యనా కుమారి, పూర్వ గవర్నర్ ఆలై మునిరెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో అలయన్స్ 106జిల్లా ఉప గవర్నర్, కే వి వి సత్యనారాయణ, జిల్లా 106 కార్యదర్శి కిరణ్ కుమార్ కోశాధికారి డాక్టర్ కృష్ణ ప్రసాద్ అలయ్ దిలీప్ కుమార్ సదనని, రీజన్ చైర్ పర్సన్ అలై దుర్గా సుభద్ర స్వాతి హెల్పింగ్ అండ్ అధ్యక్షులు పెంకె గోవిందరాజులు కార్యదర్శి మద్ద వికాస్, జోన్ చైర్మన్ నాగేంద్ర సుందరి, గణేష్, ఎన్ శ్రీనివాస్ ఎం వెంకటేష్, మణికుమార్ జోన్ చైర్మన్ రజనీ గౌరీ, వాణి శ్రీ చెక్క త్రినాధ్ , పుష్పలతతదితరులు పాల్గొన్నారు గవర్నర్ వనము శ్రీనివాసరావు విజయ్ కుమారి పూర్వ అంతర్జాతీయ అధ్యక్షులు వి ఎం రావు లను ఘనంగా సత్కరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు కంటే ముందే కులగణన చేపట్టాలి

**డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శెట్టిబలిజ సాధికారిత డైరక్టర్, కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి:బొక్కా ప్రసాద్**

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం

చేతి వృత్తులనే నమ్ముకుని నేటి సమాజంలో ఎన్నో రకాల అవమానాలను అక్రమ కేసులను తట్టుకుని బ్రతుకు జీవనం సాగిస్తున్న వెనుకబడిన తరగతులు, మరియు షెడ్యూల్ కులాల పరిస్థితి గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో మరింత దిగజారింది. దేశంలో సగానికి పైగా మరియు వందకు పైగా బీసీ ఉపకులాలు ఉన్న అభివృద్ధి మాత్రం శూన్యం. గత ప్రభుత్వంలో విభజించు పాలించు అనే విధంగా 56 బీసీ కార్పొరేషన్లుగా విభజించి ఏ కార్పోరేషన్లకు ఒక్క రూపాయి నిధులు కేటాయించ కుండా బీసీ కులాలకు తీవ్ర అన్యాయం చేసింది. అంతే కాకుండా షెడ్యూల్ కులాలకు 20 పథకాలకు పైగా వారికి అందకుండా తీవ్ర అన్యాయం చేసిందని అని అన్నారు. గతంలో స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 34



శాతంగా ఉన్న రిజర్వేషన్లను రద్దు చేసి 24 శాతానికి కుదిం చడం వల్ల 16800 మంది బీసీలకు అధికార పీఠాన్ని దూరం చేసింది. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఏ విధంగా అయితే బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు ఉన్నాయో అదేవిధంగా బీసీలకు స్థానిక సంస్థల్లో న్యాయం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం పట్ల ఆనందం వ్యక్తం చేసారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం కుల గణన పేరుతో వాలంటీర్ల ద్వారా ఓటిపిలు సేకరించింది తప్ప కులాల లెక్కలు మాత్రం తేల్చలేదని ఆయన అన్నారు. సమాజంలో స్వేచ్ఛా,సమానత్వం,ఐకమత్యంతో కూడిన సమసమాజా స్థాపనకై కలలు కన్న ఫూలే,అంబేద్కర్ ఆశయాలు నేరవేర్చాలంటే జనాభాలో మెజారిటీ ఉన్న బీసీ కులాలకు, షెడ్యూల్ కులాలకు ఆర్థికాభివృద్ధి జరగాలి, ప్రభుత్వంపరంగా సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా పూర్తి న్యాయం జరగాలంటే కుల గణన తప్పని సరి అని ఆయన అన్నారు. కుల గణన వల్ల కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలుకు సులభతరంగా ఉంటుందని,రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఇంకా15 నెలలు వరకు సమయం ఉందని దాని కంటే ముందే కులగణన చేపట్టి వెనుకబడిన తరగతులకు, షెడ్యూల్ కులాలకు అభివృద్ధికి కృషి చెయ్యాలని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శెట్టిబలిజ సాధికారిత డైరక్టర్ అండ్ కొత్తపేట నియోజక వర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బొక్కా ప్రసాద్ కోరారు.

ప్రజాభూమి

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూపుట్టినరోజు వేడుకల ఏర్పాట్లు పై ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జ్యోతుల నవీన్

ప్రజాభూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ నియోజకవర్గం లోని నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జులు ముఖ్య నాయకులతో ఈనెల 18వ తేదీన జరగబోయే ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, కూటమి నాయకులు జ్యోతుల నెహ్రూ అభిమానులు వేలాదిగా మన ప్రియతమ నాయకులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలకు తరలివస్తున్నారని వారందరికీ ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే నెహ్రూ పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు మీ అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం -యు.కొత్తపల్లి మండలంగ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం కూడా అభివృద్ధి చెందుతుందని పిఠాపురం నియోజకవర్గం ఇంచార్జ్ మర్రి రెడ్డి శ్రీనివాస్ అన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా సోమవారం కొత్తపల్లి మండలంలో శ్రీరాంపురం, పొన్నాడ, కొత్త మూలపేట, మూలపేట, అమరవల్లి, అమీనాబాద్, కొత్త మాయా పట్నం, ఎండపల్లి పంచాయతీ పరిధిలో పర్యటించి సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 14 నుండి 20వ తేదీ వరకుపల్లె పండుగ వారోత్సవాలు నియోజకవర్గంలో జరగనున్నట్లు తెలిపారు. కోట్ల రూపాయలు వెచ్చించి సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, ధన బాబు, సానా నాగు,శ్రీరాంపురం సర్పంచ్ రావి రమేష్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

## పిఠాపురం పాపగయ క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేస్తున్న దేవాదాయ కమిషనర్ దంపతులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం ఈరోజు పాతగయ క్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ కమిషనర్ దంపతులకు ఆలయ ఈవో సిబ్బంది స్వాగతం పలికారు. పిఠాపురంలోని పాతగయ క్షేత్రంలో రెండో కాశీగా పిలవబడుతున్న శ్రీ ఉమా కుటేశ్వర స్వామి రాజరాజేశ్వరి అమ్మవారి అష్టదశ శక్తి పీఠంలో పదో శక్తి పీఠంగా పిలవబడుతున్న పురోహితిగా మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించుకుని దేవాదాయ కమిషనర్ దంపతులు. దేవదాయ కమిషనర్ మాట్లాడుతూ ఈరోజు పదవ శక్తిపీఠంలో పిలవబడుతున్న పురోహితిక దేవి అమ్మవారు దర్శించుకోవడం చాలా ఆనందదాయకంగా ఉంది అన్నారు కార్యక్రమంలో దేవాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పిఠాపురం మున్సిపల్ కమిషనర్ కే కనకారావు డి ఈ. భవాని శంకర్ ల విచారణ కమిటీ నియమకం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పురపాలక సంఘ కార్యాలయంలో ఆగస్టు 31వ తేదీన జరిగిన కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కనకారావు డి ఈ భవానిశంకర్ కోట్లట విషయం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ విషయాన్ని సీరియస్ గాతీసుకున్న ప్రభుత్వం 25వ తేదీన పి పూర్ణచంద్ర రావు(మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆడిషినల్ డైరెక్టర్),ఎం బ్రహ్మజీ (పబ్లిక్ హెల్త్ డిప్యూటీ ఇంజనీరింగ్ చీఫ్),బి శ్రీనివాసులు( అడిషనల్ డైరెక్టర్ టౌన్ ప్లానింగ్) లతో విచారణ కమిటీ ని నియమించింది. సోమవారం వారు మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని జరిగిన సంఘటన విచారణ చేపట్టారు.వీడియోలను పరిశీలించారు. ముఖ్యంగా సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు,అధికారులను,బాహాబహీకి దిగిన మున్సిపాలిటీ కమిషనర్,డి ఈ ల దగ్గర నుంచి వివరణలు తీసుకున్నారు. సమావేశ ప్రారంభం దగ్గర నుంచి కౌన్సిల్ సభ్యులు అధికారులను అడిగిన ప్రశ్నలను ఆ సమయంలో ఇరువురు అధికారులు వ్యవహరించిన తీరును ఒక్కొక్కరిని అడిగి స్టేట్మెంట్ నమోదు చేసుకున్నారు. నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని అధికారులు ఇద్దరు పైన చర్యలు ఉంటాయన్నారు.కౌన్సిల్ మినిట్స్ బుక్ లో కౌన్సిల్ నిర్ణయానికి భిన్నంగా మినిట్స్ నమోదు చేస్తున్నారని కౌన్సిలర్లు అందరూ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

## ప్రొఫెసర్ సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు కుంచే అంజిబాబు

ప్రజాభూమి, గొల్లప్రోలు



మానవ హక్కుల నేత, ప్రముఖ రచయిత, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జి .ఎన్ సాయిబాబా మృతి ప్రజా ఉద్యమానికి తీరనిలోటని ఏఐఎఫ్ టు యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు అన్నారు. పిఠాపురం నియోజకవర్గం, మండల కేంద్రం గొల్లప్రోలు జగనన్న కాలనీలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్యప్రజా సంఘాల ఆధ్వర్యంలో జీ.ఎన్. సాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్టియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబాకు మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే నెపంతో 90% అంగవైకల్యం ఉన్న ప్రొఫెసర్ సాయిబాబాను 10 ఏళ్ల పాటు జైలు అండా సెల్ లో ఉంచి తన ఆరోగ్య సమస్యలను పట్టించుకోకుండా ఎన్నో చిత్రహింసలకు గురిచేసి, మానసికంగా వేధించారన్నారు. కనీసం తన తల్లి చనిపోతే కడచూపు చూడనివ్వలేదని అన్నారు. . ప్రొఫెసర్ సాయిబాబా మృతి పట్ల ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్ టు యు తదితర ప్రజా సంఘాల తరఫున ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించి, వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా ఆశయా సాధనకు కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ టు జిల్లా నాయకులు డి నారాయణ మూర్తి కేశవరపు వీరన్న గొర్ల శివ బల్ల సోమరాజు వేగిశెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీసత్యసాయి జిల్లాలో అత్తాకోడళ్లపై సామూహిక అత్యాచారం ఘటనపై ప్రత్యేక కోర్టు ద్వారా విచారణ

### కఠిన చర్యలతో మహిళలపై నేరాలకు అడ్డుకట్ట:- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి



మహిళలపై నేరాలు చేసేవారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మహిళలపై జరిగే నేరాల విషయంలో నిందితులకు ఖచ్చితంగా, వేగంగా శిక్ష పడేలా దర్యాప్తు సాగాలని సిఎం ఆదేశించారు. మహిళలపై నేరాలకు పాల్పడితే శిక్ష తప్పదనే భయం నేరగాళ్లలో రావాలని చంద్రబాబు అన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో అత్తాకోడళ్ళపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనపై ముఖ్యమంత్రి డీజీపీ, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఇందులో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా, చిలమత్తూరు మండలం, నల్లబొమ్మనిపల్లిలో అత్తాకోడళ్లపై సమూహిక అత్యాచార ఘటనలో జరుగుతున్న విచారణపై సమీక్షించారు. ఈ ఘటనలో నిందితులకు తక్షణం శిక్షలు పడేలా చేయాల్సిన అవసరం ఉందన్న ముఖ్యమంత్రి ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి కేసును విచారించాలని అన్నారు. దీని కోసం హైకోర్టుకు విన్నవించి ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడటానికి, మహిళలకు స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దీనితో పాటు గతంలో బాపట్ల జిల్లాలో మహిళపై సామూహిక అత్యాచారం, హత్య ఘటనపైనా ప్రత్యేక కోర్టు ద్వారా విచారణ జరిపించి నిందితులకు వెంటనే శిక్ష పడేలా చేయాలని సిఎం అన్నారు. లైంగిక వేధింపులు, మహిళలపై దాడి వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించి త్వరగా న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ విధానం అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. శ్రీ సత్యసాయి జిల్లా ఘటనకు సంబంధించి ఇప్పటికే పలు కీలక అంశాలను దర్యాప్తు బృందం రాబట్టిందన్నారు. అత్యాచారానికి పాల్పడ్డ నిందితులు దొంగతనాలకు పాల్పడు తుండటంతో పాటు అత్యాచారాలకు పాల్పడతారన్న అంశం విచారణలో తేలిందన్నారు. నేరగాళ్లను గుర్తించడానికి, కట్టడి చేయడానికి, కఠినంగా శిక్షలు వేయడానికి టెక్నాలజీ ద్వారా సాక్ష్యాలను సేకరించాలని సిఎం అధికారులకు ఆదేశించారు. నేరస్తులను పట్టుకోవడంలో సిసి కెమెరాలు సహా అందుబాటులో ఉన్న అన్ని సాంకేతిక అంశాలను వాడుకోవాలని సూచించారు. నేరస్తులను వెంటనే గుర్తించే వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా సీసీటీవీ కెమెరాల సంఖ్యను పెంచే యోచనలో ప్రభుత్వం ఉందని సిఎం అన్నారు. ఇప్పటికే ఉన్న సీసీటీవీ కెమెరాలను పూర్తిగా అందుబాటులోకి తేవడంతో పాటు కొత్తవాటిని ఏర్పాటు చేయాలని సిఎం ఆదేశించారు. అదే విధంగా నేరాలను అరికట్టేందుకు ప్రజల సహకారం కూడా తీసుకోవాలని.....ఎక్కడైనా లైంగిక వేధింపులు, ఘర్షణలు, వివాదాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగితే ఆ సమాచారాన్ని, వాటికి తగ్గ ఆధారాలును పోలీసులతో పంచుకోవాలని సిఎం కోరారు. ప్రజల సహకారంతో నేరాల అడ్డుకట్ట మరింత సమర్థవంతంగా చేయవచ్చని సిఎం అన్నారు. పోలీసులకు సమాచారం పంపిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామనే నమ్మకాన్ని కూడా పోలీసు శాఖ కల్పించాలని సిఎం అన్నారు. ఈ విషయంలో అపోహలు తొలగించి ప్రజల సహకారం తీసుకోవాలని సిఎం సూచించారు. ప్రజల ప్రాణాలకు, మహిళల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, ప్రతి వ్యక్తికి, ప్రతి మహిళ స్వేచ్ఛగా తిరిగేలా రాష్ట్రంలో శాంతి భద్రతలు కల్పించేందుకు అవసరమైన ప్రతి చర్య తీసుకుంటామని సిఎం చంద్రబాబు అన్నారు.

## వరద నిర్వహణ కార్యక్రమాలు పటిష్టంగా నిర్వహించేందుకు చర్యలు

### రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నాలుగు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు పడనున్న నేపథ్యంలో సంభవించే ఆకస్మిక వరదలను ధీటుగా ఎదుర్కొనేం దుకు జలవనరులు , రెవిన్యూ శాఖల అధికారులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆకస్మికంగా సంభవించే వరదల వల్ల ఎటు వంటి ప్రాణ, ఆస్తి నష్టం కలుగకుండా వరద నిర్వహణ కార్యక్రమాలను ముందస్తు ప్రణాళికలతో ప్రణాళికా బద్ధంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు. సోమ వారం రాష్ట్ర సచివాలయంలో జలవనరుల శాఖ అధికా రులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి నాలుగు రోజులపాట రాష్ట్రంలో కురువనున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికా రులకు దిశ నిర్ధేశం చేరన్నారన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ప్రత్యేకించి రాయలసీమ ప్రాంతంలోని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, అనంతపురం, కర్నూలు, ప్రకాశం, వైఎస్ఆర్ కడప తదితర జిల్లాలో భారీ వర్షాలు పడనున్నా యని వాతావరణ కేంద్రం హెచ్చరించిన నేపథ్యంలో ఆయా జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజక్టులు, వాటి పరీవాహక ప్రాంతాలతో పాటు రిజర్వాయర్లు, వాగులు, వంకలు, చెరువుల ప్రత్యేక దృష్టి సారించి ఎటు వంటి ఆకస్మిక వరదలు సంభవించే అవకాశం లేకుండా గండ్లు పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ముందస్తు ప్రణాళికలతో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు. ఆయా ఇరిగేషన్ ప్రాజక్టులు, రిజర్వాయర్లు, వాగులు, వంకలు, చెరువుల్లోకి వచ్చే ఇన్ ఫ్లోను ఎప్పటి కప్పుడు అంచనా వేస్తూ అందుకు తగ్గట్టుగా తక్షణ చర్యలు చేపట్టే విధంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అయా జిల్లాలకు చెందిన జిల్లా కలెక్టర్లతో ఎప్పటి కప్పుడూ మాట్లాడుతూ వాతావరణ శాఖ, ఆర్.టి.జి.ఎస్. నివేదికల ఆధారంగా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించార న్నారు. ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పుల దృష్ట్యా 30 రోజుల్లో కురిసే వర్షం మూడు గంటల్లోనే కురుస్తున్న నేపథ్యంలో అందుకు తగ్గట్టుగా అధికారులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారన్నారు. శ్రీశైలం నుండి 1.31 లక్షల క్యూసెక్కుల నీరు తుంగభద్ర ప్రాజెక్టులోకి వస్తున్న నేపథ్యంలో నాగార్జున సాగర్, ప్రకాశం బ్యారేజ్ ను పర్యవేక్షించుకోవాలని సూచించారన్నారు. నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 78 టిఎంసీలు అయితే మంచి నిర్వహణతో ఇప్పటికే 52 టిఎంసీల నీటిని నిల్వ చేసుకోవడం జరిగిందని, మిగిలిన 26 టిఎంసీలకు మించి ఆ ప్రాజక్టులోకి నీటిని రానీయ కుండా ముందస్తు ప్రణాళికలతో తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించినట్లు తెలిపారు. 2017 లో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పెన్నా నది అనుసంధానమైన ఉన్న పలు వాగులు పొంగి పొర్లడం వల్ల నెల్లూరు పట్టణం ముంపుకు గురైందని, అటు వంటి సమయంలో తాను మూడు రోజుల పాటు అక్కడే ఉండి పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకు రానవడం జరిగిందని ముఖ్యమంత్రి తెలిపారన్నారు. గత అనుభవాల దృష్ట్యా, ప్రస్తుతం ఎటు వంటి విపత్తులు సంభవించకుండా ముందస్తు ప్రణాళికలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు. జలవనరుల ప్రాజెక్టులపై గత ప్రభుత్వం చూపించిన నిర్లక్ష్య దోరణి వల్ల పలు జలాశయాల్లో నీటి మట్టాలు అడుగంటా యన్నారు. మంత్రితో పాటు జలవనరుల శాఖ ఇంజనీరింగ్ చీఫ్ ఎం.వెంకటేశ్వరరావు ఉన్నట్లు ఆయన తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పనులను నవంబరు నుండి ప్రారంబిస్తామని, సి.డబ్ల్యు.సి., పి.పి.ఐ. షెడ్యూలు కంటే ముందుగానే ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించు కునేందుకు నేడు కాంట్రాక్టు సంస్థలు,అధికారులతో పోలవరంపై సమీక్ష చేస్తున్నామని మంత్రి తెలిపారు.

## ప్రొఫెసర్ సాయిబాబా జీవితం ఆదర్శనీయం

### - ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

ప్రజా భూమి, గోకవరం



మానవ హక్కుల నేత, ప్రముఖ రచయిత, ప్రజా ఉద్యమకారుడు ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా మరణం పట్ల ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్టియు, తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గోకవరం మండలం రంపయర్రంపాలెం గ్రామంలో ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ జీవితాంతం ప్రజల పక్షాన నిలిచిన నేరానికి అర్బన్ నక్సలైటుగా,మావోయిస్టు యాక్టివిస్టుగా ముద్ర వేయబడి పదేళ్ల జైలు శిక్షలతో అనారోగ్యం పాలైన ప్రొఫెసర్:సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు..90 శాతం అంగవైకల్యంతో అమలాపురం నుండి హైదరాబాదుకు అక్కడి నుండి ఢిల్లీ యూనివర్సిటీ దాకా ప్రజా ఉద్యమాల గుండా ఆయన సాగించిన పయనం ఎంతోమందికి ఆదర్శం. అన్నారు. తీవ్రమైన రాజ్య హింసలో,అకారణ శిక్షల మధ్య దశాబ్దం పాటు తీవ్రమైన నిర్బంధంలో జైలు జీవితం గడిపిన ఆయన జీవితం నుండి నేటి యువత నేర్చుకోవాల్సింది ఎంతో ఉందన్నారు.దేశద్రోహ చట్టాలతో, UAPA లాంటి నిరంకుశ చట్టాలతో నిరపరాధిగా నిరూపించుకునే బాధ్యత రాజ్యం నుండి ముద్దాయికి సంక్రమించడం, పదేళ్ల తర్వాత నిరపరాధిగా తేల్చడమే అతని మరణానికి మూలకారణం అన్నారు. అందుకే ఇది రాజ్యం హత్య తప్ప మరొకటి కాదన్నారు.భారత న్యాయ సంహిత పేరిట వలస చట్టాలను మరింత పదును పెడుతున్న దుర్మార్గాన్ని, ప్రజాస్వామిక వాదుల గొంతు నొక్కి, దండకారణ్యంలో ప్రజలపై అధర్మ యుద్ధాన్ని సాగిస్తున్న పాలక కుట్రలకు వ్యతిరేకంగా పోరాడటమే,జి.యన్ సాయిబాబాకు మనం అందించే నిజమైన నివాళి అన్నారు. ప్రజా సంఘాల తరఫున ప్రొఫెసర్ సాయిబాబా కు ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ టు యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు మరియు గోలి ముసలయ్య కొత్తల అప్పారావు అల్లాడ అబ్బులు గద్దం చంద్రమ్మ నక్క వీర రాఘవ వడ్లపాటి చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా మరణం రాజ్య హత్యే

### - ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు
### - ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్టియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి.

ప్రజాభూమి జగ్గంపేట.



మానవ హక్కుల నేత, ప్రముఖ రచయిత, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జి .ఎన్ సాయిబాబా మృతి ప్రజా ఉద్యమానికి తీరనిలోటని ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు అన్నారు. జగ్గంపేట శివారు, రంగవల్లి నగర్ లో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం , అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జీ.ఎన్. సాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా మరణం రాజ్యం హత్యే నని అన్నారు. మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే నెపంతో 90% అంగవైకల్యం ఉన్న ప్రొఫెసర్ సాయిబాబాను 10 ఏళ్ల పాటు జైలు అండా సెల్ లో ఉంచి తన ఆరోగ్య సమస్యలను పట్టించుకోకుండా ఎన్నో చిత్రహింసలకు గురిచేసి, మానసికంగా వేధించారన్నారు. కనీసం తన తల్లి చనిపోతే కడచూపు చూడనివ్వలేదని అన్నారు. ఈ దేశంలో పీడిత ప్రజల గొంతై మాట్లాడిన మేధావులను చిత్రహింసలకు గురి చేయడం పరిపాటిగా మారిందని అన్నారు. గతంలో ఆదివాసి హక్కులనేత పాస్టర్ స్టాన్ స్వామి కి కూడా జైలులో బెయిల్ ఇవ్వకుండా ,సరైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యం చేయడం వలన చనిపోయాడని గుర్తు చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా పీడిత ప్రజల విముక్తి కోసం తన కళాన్ని, గలాన్ని వినియోగించి చనిపోయేంత వరకు పోరాడరన్నారు. ఖైదీల హక్కుల కోసం పోరాటం మొదలుకొని గ్రీన్ హంట్ కు వ్యతిరేకంగా మరియు దళిత,ఆదివాసి హక్కుల కోసం పోరాడిన మహానీయుడని కొనియాడారు. ప్రొఫెసర్ సాయిబాబా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో ఒక రైతు కుటుంబంలో జన్మించి ఢిల్లీ ప్రొఫెసర్ స్థాయికి ఎదిగి, ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకి తీరని లోటని అన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా మృతి పట్ల ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్ టు యు తదితర ప్రజా సంఘాల తరఫున ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించి, వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా ఆశయా సాధనకు కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ టు యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచె అంజిబాబు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నాయకులు కొండేపూడి మంగయ్య అమ్మ దొమ్మేటి అర్జున్ పాపయమ్మ జగన్నాథం సత్తిబాబు భద్రాసి వీరబాబు దేగల రామారావు తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి

## మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడ్రా ప్రక్రియలో పాల్గొన్న కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్




ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం ఉదయం అమలాపురం కలెక్టరేట్లోని గోదావరి భవన్లో మద్యం దుకాణాల కేటాయింపునకు సంబంధించి లక్కీ డ్రా ప్రక్రియను దరఖాస్తుదారుల సమక్షంలో రెవెన్యూ, ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారులు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన లక్కీ డ్రా ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి లక్కీ డ్రా ప్రక్రియను నిర్వహించారు.కౌంటర్ 1 వద్ద అమలాపురం, కొత్తపేట ముమ్మిడివరం సర్కిల్ లకు సంబంధించి లక్కీ డ్రా లాటరీ ప్రక్రియ నిర్వహించగా, కౌంటర్-2 వద్ద రాజోలు ఆలమూరు రామచంద్రపురం సర్కిల్ లకు లక్కీ డ్రా ప్రక్రియను నిర్వహించారు. ప్రశాంతంగా నిర్వహించిన మద్యం దుకాణాల లక్కీ డ్రా ప్రక్రియ మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నూతన మద్యం షాపుల విధానం ప్రకారం 2024 - 26 సంవత్సరమునకు గాను జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రక్రియ దరఖాస్తుదారుల సమక్షంలో అత్యంత పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో పూర్తిచేయడం జరిగిందన్నారు. రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి రెండు కౌంటర్ల వద్ద వీడియో గ్రాఫర్లతో పూర్తి ప్రక్రియను వీడియోగ్రఫీ చిత్రీకరించినట్లు తెలిపారు. జిల్లాలోని 133 మద్యం దుకాణాలకు 4087 దరఖాస్తులు దాఖలు చేయగా ,133 మద్యం షాపులకు లక్కీ డ్రా ద్వారా 133 మందిని ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ ప్రసాద్, రెవెన్యూ, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నాలుగు లేబర్ కోడ్స్ , మూడు నేర చట్టాల రద్దుకై

### కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై రాష్ట్ర స్థాయి సదస్సు పోస్టర్, కరపత్రం ఆవిష్కరణ!



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఆంధ్రప్రదేశ్లోని రెండు ఐఎఫ్టియు సంఘాలు ఉమ్మడి రాష్ట్ర స్థాయి సదస్సు ఈనెల 18న విజయవాడలో జరుపుతున్నాయి.ఈ సదస్సు జయప్రదం కోసం వేసిన పోస్టర్లు, కరపత్రాలను సోమవారం సాయంత్రం ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు, మూడున్నర చట్టాలు రద్దు చేసే వరకు, ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణ నిలిపివేసే వరకు తమ పోరాటం సాగుతుందని, విశాఖ ఉక్కు ప్రైవేటు కరణ ఆపాలని, అంగన్వాడి, ఆశ, మిడ్ డే మీల్ వంటి స్కీం వర్కర్లందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రతి కార్మికునికి నెలకు 26 వేల రూపాయలు జీతం చెల్లించాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలులోకి తెచ్చి, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, భవన నిర్మాణరంగ బోర్డు ద్వారా కార్మికుల సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు కే నరసింహ, బొడ్డు సత్యనారాయణమూర్తి, పి నాగేశ్వరరావు, రాఘవ, ఎల్లారావు, రాజేష్, నూకరాజు, అనూక్ పాల్గొన్నారు

## తూర్పుగోదావరి జిల్లాలో 155 మద్యం షాపులకు లక్కీడ్రా..

### మొత్తం 3332 దరఖాస్తులు.జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ జిల్లాలో ప్రారంభమైన మద్యం షాపుల లాటరీ ప్రక్రియ సోమవారం జరిగాయి. జిల్లాలో మొత్తం 155 షాపులకు 3332 దరఖాస్తులు దాఖలు అయినట్లు అధికారులు తెలిపారు. కలెక్టరేట్ లోని వివేకానంద సమావేశ మందిరంలో లాటరీ ప్రక్రియను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి కృష్ణకుమారి ,ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రేణుక. కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు ల సమక్షంలో సోమవారం ఉదయం 8 గంటలకే ప్రారంభమైన లక్కీ డ్రా కార్యక్రమం ప్రారంభమయ్యాయి . మద్యం షాపులు డ్రా ఏర్పాట్లను ముందుగా పరిశీలించిన కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి పరిశీలించారు.

## ఆరోగ్యశాఖపరిధిలోకి హెల్త్ సెక్రటరీలను తీసుకురావాలని ధర్నా



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ, వార్డు హెల్త్ సెక్రటరీలను వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోకి తీసుకురావాలని కోరుతూ కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద సచివాలయ ఏఎన్ఎంలు ధర్నా నిర్వహించి, డి అండ్ హెచ్ ఓ కి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఏపీ యునైటెడ్ విలేజ్ అండ్ వార్డ్ హెల్త్ సెక్రటరీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నీరజ, నాగ వరలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభారాణి, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రతన్ రాజు మాట్లాడుతూ,కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలిచిన సచివాలయ ఏఎన్ఎంలను తక్షణమే ఆరోగ్య శాఖపరిధిలోకి తేవాలని, హెల్త్ ఎంప్లాయిస్ కి అమలు చేసే 35 క్యాజువల్ లీవ్స్ ఏఎన్ఎంలు కూడా అమలు చేయాలని, 60 రకాల మొబైల్ యాప్స్ లో పనిచేస్తున్న భారాన్ని తగ్గించాలని, గ్రౌండ్ లెవెల్ లో పనిచేసే ఏఎన్ఎం లకు ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఇచ్చినట్టుగా అన్నిచోట్ల వేసే అవకాశం లేదా బయోమెట్రిక్ పద్ధతికి వెసులుబాటు కల్పించాలని, యూనిఫాం అలవెన్స్, వ్యాక్సిన్ క్యారియర్ ట్రాన్స్ పోర్ట్ అలవెన్సులు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంతాలలోని పి. హెచ్.సి, సి. హెచ్.సి లలో ఏఎన్ఎంలకు రాత్రి షిఫ్టులు వేయడం మానుకోవాలని, జిఎన్ఎమ్ ట్రైనింగ్ పూర్తయిన వారికి ఎం.పి. హెచ్.ఏ (ఎఫ్) ప్రమోషన్లు కల్పించాలని, ఏఎంఎం జాబ్ చార్ట్ ప్రకారం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు మాత్రమే పని చేయించాలని, ఆదివారాలు పండుగ సెలవుల్లో డ్యూటీలు వెయ్యరాదని, సెలవు మంజూరు సులభతరం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్ల శ్రీనివాసరావు ఎండి.ఇబ్రహీం, సిహెచ్. ఉషా, బి.రాణి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 136 మద్యం దుకాణాలకు లాటరీ ప్రక్రియ

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.





ప్రజాభూమి, అనంతపురము

జిల్లాలో 136 మద్యం దుకాణాలకు లాటరీ ప్రక్రియ చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. పేర్కొన్నారు. సోమవారం నగరంలోని జేఎన్టీయూ ఆడిటోరియంలో మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ, జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు, లక్కీడిప్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు వెల్లడించారు. సోమవారం స్థానిక జేఎన్టీయూ ఆడిటోరియంలో మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీడిప్ ప్రక్రియను ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 8 గంటల ప్రారంభమైన లక్కీడిప్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రశాంతంగా నిర్వహించిన దుకాణాల లక్కీడిప్ ప్రక్రియ మధ్యాహ్నం 4 గంటల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,బి జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శంగా మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడిప్ ప్రక్రియ చేపట్టినట్లు చెప్పారు. పూర్తి ప్రక్రియను వీడియోగ్రఫితో చిత్రీకరించినట్లు తెలిపారు. ఆయా షాపులకు టెండర్లు దాఖలు చేసిన దరఖాస్తుదారుల సమక్షంలోనే లక్కీడిప్ తీసి షాపు దక్కించుకున్న వారి పేరును ప్రకటించినట్లు తెలిపారు. ఒక దరఖాస్తు దారుడు ఒకే పేరు మీద మూడు లేదా నాలుగు దరఖాస్తులు చేసుకొని ఉండవచ్చునని, ఇక్కడ దాదాపుగా 2,000 మంది హాజరైనారని, గెజిట్ లో పొందుపరిచిన మాదిరిగా ఒక్క మద్యం దుకాణానికి గరిష్టంగా 47 మంది అని, కొన్నిచోట్ల తక్కువగాను, కొన్ని చోట్ల ఎక్కువగాను మొత్తం 136 షాపులకు గాను యావరేజ్ గా 24 మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. దరఖాస్తుదారుని లక్కీ డిప్ ద్వారా మద్యం దుకాణం లభించిన వ్యక్తికి ఆన్లైన్లో లాగిన్లో బ్యాంక్ అధికారుల ద్వారా చేసి చలానా జనరేట్ చేసి కన్ఫర్మేషన్ ను ఇవ్వడం జరిగిందని, బ్యాంక్ కౌంటర్లను ఓపెన్ చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టంగా నిర్వహించడం జరిగిందని, ఈ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని, పురుషులు ఎంతమంది, మహిళలు ఎంతమంది ఎన్ని పూర్తి అయ్యాయి, అనే విషయాన్ని ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి, సిఐలు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సామూహిక అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

**-ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బాధితులను ఆదుకోవాలి**

**-వలస కార్మిక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి**

**-శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ దిల్షాద్**



ప్రజాభూమి, హిందూపురంటౌన్

సామూహిక అత్యాచారాలకు పాల్పడ్డ నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేపట్టి వెంటనే కఠినంగా శిక్షించాలని సిఐటియు శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ దిల్షాద్ డిమాండ్ చేశారు. చిలమత్తూరు మండలం నల్లబొమ్మినపల్లి గ్రామ సమీపంలో ఉపాధి కోసం వలస వచ్చిన అత్త, కోడలు దుండగుల చేతిలో సామూహిక అత్యాచారానికి గురయ్యారు. అత్యా చారానికి గురైన అత్తా కోడలు హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వీరిని సోమవారం సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ దిల్షాద్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి, ఉషారాణితో పాటు పెద్ద ఎత్తున సిఐటియు, శ్రామిక మహిళ నాయకులు ప్రభుత్వ అసుపత్రి వద్దకు వచ్చారు. తొలుత ఆసుపత్రి సూపరింటెండెంట్ లింగన్నను బాధితులను కలవడానికి అనుమతి కోరారు. అయితే ఆయన తమకు సంబంధం లేదని, వారు చికిత్స పొందుతున్న వార్డు వద్ద పోలీస్ ఎస్కార్ట్ ఉన్నారని, వారి అనుమతి తీసుకుని పోవాలని సూచించారు. అనుపత్రి వద్ద సిఐటియు నాయకులు పెద్ద ఎత్తున వచ్చిన విషయం తెలుసుకున్న వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు అసుపత్రి వద్దకు తన సిబ్బందితో వచ్చారు. సిఐని నాయకులు బాధితులను కలవడానికి అనుమతి కోరారు. ఆయన సైతం అనుమతి ఇవ్వడానికి నిరాకరించారు. అధికారుల అనుమతులు లేనిదే అనుమతించమని పేర్కొన్నారు. దీంతో ఫోన్ ద్వారా డీఎస్పీ మహేష్ ను ముగ్గురు మహిళలు కలవడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. దీంతో ఆయన కేవలం మహిళలకు మాత్రమే ఇస్తామని చెప్పారు. దీంతో ఆయన అనుమతితో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ దిల్షాద్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి, కెవిపిఎస్ నాయకురాలు జ్యోతమ్మలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల వద్దకు వెళ్లి వారిని పరామర్శించి, వారికి తాము అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం బయటకు వచ్చిన వారు విలేకరులతో మాట్లాడుతూ, సామూహిక అత్యాచారానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో కోడలి ఆరోగ్యం కాస్తా బాగుందని, అత్త ఆరోగ్యం ఇంకా కుదట పడలేదన్నారు. ఆరు మంది వచ్చి బెదరించి అత్యాచారానికి పాల్పడ్డరని తెలిపారు. ఈ ఆరు మందిని పోలీసులు వెంటనే అరెస్టు చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేపట్టి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఆదివారం మంత్రి, ఇతర ప్రభుత్వ పెద్దలు వారిని పరామర్శించి, ప్రభుత్వ పరంగా అన్ని విధాలా అదుకుంటామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు బాధితుల కుటుంబానికి భద్రత కల్పించి, వారిని అన్ని విధాలా అదుకోవాలన్నారు. లేని పక్షంలో బాధితుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలను చేపడుతామన్నారు. ఇలాంటి సంఘటనలు అనేక ప్రాంతాల్లో జరుగుతున్నప్పటికి వీటిని అరికట్టడంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదన్నారు. ముఖ్యంగా ఇలాంటి ఘటనలు మత్తు పదార్థాల వల్లే జరుగుతున్నాయని, వీటిని పోలీసులు అరికట్టడానికి ముందుకు వచ్చిన రాజకీయ ఒత్తిళ్ళతో వెనకడుగు వేయాల్సిన పరిస్థితి వస్తోందని, వీటిని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అన్నారు. దీంతో పాటు టీవీ సీరియల్ లు సెన్సార్ బోర్డు నిబంధనల అతిక్రమించి విస్తృతమైన అసభ్యకర సన్నివేశాలు జోడించడం బాధాకరమన్నారు. సోషల్ మీడియా వేదికగా అసభ్యకరమైన వీడియోలు ఉండడం మహిళల మీద అత్యాచారాలకు కారణమవు తున్నాయన్నారు. ప్రభుత్వం గాలికి వదిలేసిన వలస కార్మిక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు వివిధ పరిశ్రమల్లో పనుల కోసం తీసుకొచ్చిన వలస కార్మికులకు ఆయా పరిశ్రమ నిర్వాహకులు అన్ని సౌకర్యాలను కల్పించడంతో పాటు వారి బాధ్యతను పరిశ్రమ నిర్వహకులే తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వలస కార్మిక చట్టం అమలు కోసం సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలను చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ హిందూపురం ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు లావణ్య, శోభారాణి, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వి రమణ, ఐద్వా జిల్లా నాయకులు జ్యోతమ్మ, జై భీమ్ నాయకులు నాగరాజు, సిఐటియు పట్టణ నాయకులు విఆర్ రాము, రామకృష్ణ, సదాశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కడిగిన ముత్యంలా భాసిల్లిన ప్రొఫెసర్ సాయిబాబా

### నివాళులర్పించిన పౌర సంక్షేమ సంఘం



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

సామాజిక పౌర హక్కు ల యోధుడు ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అమలాపురం నివాసి గోకరకొండ నాగ సాయి బాబా (57) మృతి ప్రజాస్వామ్య అణచివే తకు జరిగిన అసాధార ణ దుస్సంఘటనగా ప్రముఖ సామాజిక వేత్త పౌరసంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నా రు. బాల్యం నుండి తీవ్ర మైన వైకల్యంతోనే జీవి తాన్ని ఎదురొడ్డి పోరా డుతూ ఉన్నతవిద్యలు చదివి ఢిల్లీ యూనివర్సి టీ ఇంగ్లీష్ ప్రొఫెసర్ గా వేలమంది విద్యార్థులకు అత్యుత్తమ భవిష్యత్తు దించిన ప్రజ్ఞాశాలిగా పేర్కొన్నారు. తుది జీవి తంలో తీవ్ర అనారోగ్య కర మరణానికి ఏడాది ముందు మావోయిస్టుల తో సంభంధాలున్నాయ న్న అభియోగంతో 9ఏళ్ల పాటు చేయని నేరానికి చట్టవ్యతిరేక కార్యకలా పాల నిరోధక చట్టం (యూఏపీఏ- అన్‌లా ఫుల్ యాక్టివిటీస్ ప్రివెన్షన్ యాక్ట్) కింద బెయిల్ లేకుండా నాగ పూర్ జైలులో కఠిన శిక్ష ఎదుర్కోవడం.. సుప్రీం కోర్టుఆదేశాలతో తుద కు నిర్దోషిగా హైకోర్టు ధర్మాసనం ప్రకటించడం ప్రజాస్వామ్యానికి పదేళ్ల సంకెళ్లు పడిన నాటి చీకటి అధ్యాయం తీరు దురదృష్టకర ఘటనగా దేశ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. కడిగిన ముత్యంగా జన జీవన స్రవంతిలోకి వచ్చిన సాయిబాబా జైలు జీవితంలో ఏర్ప డిన తీవ్రఅనారోగ్యానికి బలవ్వడం బాధాకరమన్నారు. విలువైన విద్యా వేత్తను ప్రజాసామ్య హక్కులు కాపాడే వారధిని కోల్పోయిన సమాజానికి తీరని లోటుగా నివాళులర్పిం చారు.

## ప్రొఫెసర్ సాయిబాబా జీవితం ఆదర్శనీయం

### ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులువల్లూరి రాజబాబు




ప్రజా భూమి పెదపూడి.

మానవ హక్కుల నేత, ప్రముఖ రచయిత, ప్రజా ఉద్యమకారుడు ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా మరణం పట్ల ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్టియు, పారిశుద్ధ్య కార్మికుల సమాఖ్య తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అనపర్తి నియోజకవర్గం మండల కేంద్రం పెదపూడి శివారు కైకవోలు సెంటర్లో ఏపీఆర్సిఎస్ జెండా ఫోల్ వద్ద ప్రజా సంఘాల శ్రేణులు ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, డివిజన్ ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా కమిటీ సభ్యులు మడికి సత్యం, వెళ్లే సత్తిబాబు, పారిశుద్ధ్య కార్మికుల సమాఖ్య కన్వీనర్ బొచ్చా యేసు, అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక కార్యదర్శి బి శ్రీనివాస్, తదితరులు ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరు రాజీవ్ మాట్లాడుతూ జీవితాంతం ప్రజల పక్షాన నిలిచిన నేరానికి అర్బన్ నక్సలైటుగా,మావోయిస్టు యాక్టివిస్టుగా ముద్ర వేయబడి పదేళ్లు జైలు శిక్షలతో అనారోగ్యం పాలైన ప్రొఫెసర్:సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు..90 శాతం అంగవైకల్యంతో అమలాపురం నుండి హైదరాబాదుకు అక్కడి నుండి ఢిల్లీ యూనివర్సిటీ దాకా ప్రజా ఉద్యమాల గుండా ఆయన సాగించిన పయనం ఎంతోమందికి ఆదర్శం. అన్నారు.తీవ్రమైన రాజ్య హింసలో,అకారణ శిక్షల మధ్య దశాబ్దం పాటు తీవ్రమైన నిర్బంధంలో జైలు జీవితం గడిపిన ఆయన జీవితం నుండి నేటి యువత నేర్చుకోవాల్సింది ఎంతో ఉందన్నారు.దేశద్రోహ చట్టాలతో, %ఖుూాా% లాంటి నిరంకుశ చట్టాలతో నిరపరాధిగా నిరూపించుకునే బాధ్యత రాజ్యం నుండి ముద్దాయికి సంక్రమించడం, పదేళ్ల తర్వాత నిరపరాధిగా తేల్చడమే అతని మరణానికి మూలకారణం అన్నారు. అందుకే ఇది రాజ్యం హత్య తప్ప మరొకటి కాదన్నారు.భారత న్యాయ సంహిత పేరిట వలస చట్టాలను మరింత పదును పెడుతున్న దుర్మార్గాన్ని, ప్రజాస్వామిక వాదుల గొంతు నొక్కి, దండకారణ్యంలో ప్రజలపై అధర్మ యుద్ధాన్ని సాగిస్తున్న పాలక కుట్రలకు వ్యతిరేకంగా పోరాడటమే,జి.యన్ సాయిబాబాకు మనం అందించే నిజమైన నివాళి అన్నారు. ప్రజా సంఘాల తరపున ప్రొఫెసర్ సాయిబాబా కు ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బంగారు ప్రసాద్, బొచ్చ అనిల్, విరగని అజయ్, కొవ్వూరు అనిల్ కుమార్ రెడ్డి, సత్తి సూర్యనారాయణ రెడ్డి , అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావం వల్ల ప్రజల అప్రమత్తంగా ఉండండి

## పెన్నా నదిలోకి ఎవరు దిగవద్దు- హెచ్చరిక జారీ చేసిన మండల ఎస్సై చిరంజీవి

ప్రజా భూమి ఒంటిమిట్ట:




తుఫాన్ సమయంలో సిద్ధవటం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నది పరివాహ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు పెన్నా నదిలోకి ఎవరు దిగవద్దని మండల ఎస్సై చిరంజీవి తెలియజేశారు మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో ఆయన సోమవారంమాట్లాడుతూ తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా లోతట్టు పల్లె ప్రాంతాల ప్రజలు పెన్నా నదిలోకి ఎవరి దిగవద్దని నదీ పరివాహ ప్రాంతాల్లో పెన్నా నదిలో సుడిగుండాలు గుంతలు ఎక్కువ ఉన్నాయని ప్రమాదాలు తెచ్చుకోవద్దని అతిక్రమించిన ఎడల చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన హెచ్చరికలు జారీ చేశారు ఇటీవలే సిద్ధవటం లోకాజ్వే వద్ద పెన్నా నదిలో దిగి మృత్యువాత పడ్డారని అలాంటి సంఘటనలు పునర్వాతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు మండల పరిధిలోని జ్యోతి, వంతాటి వెలుగు పల్లి గాండ్లపాలెం ఆకుల వీధి ప్రజలు ఎగువ ప్రాంతంలో అధికంగా వర్షాలు పడ్డాయి కనుక పెన్నా పరివాహ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఏదైనా సమస్య వస్తే మాకు వెంటనే సమాచారం తెలపాలని ఆయన తెలియజేశారు కొత్త వ్యక్తులు ఎవరైనా కూడా పెన్నా పరివాహ ప్రాంతాల్లో సంచరిస్తే మాకుతెలపాలని ఆయన అన్నారు.

# బొందలకుంటలో పల్లె పండుగ

## 9.30 లక్షల సిసి రోడ్ల నిర్మాణ ప్రారంభోత్సవం

ప్రజా భూమి ముద్దనూరు



మండల పరిధిలోని బొందలకుంటలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమాన్ని సోమవారం అధికారులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీలో 9.30 లక్షల సిసి రోడ్ల నిర్మాణం పనులను అధికారులు సోమవారం భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వరద కిషోర్ రెడ్డి, ఎంపీడీవో ముకుందారెడ్డి, సర్పంచ్ గాళం మునేశ్వరి, వెంకటసుబ్బయ్య. మండల వివిధ శాఖ అధికారులు, ఉపాధి సిబ్బంది,సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాల్లో అక్రమ నిర్మాణాలపై నామమాత్రంవిచారణ

ప్రజాభూమి ముద్దనూరు.

గత ప్రభుత్వం చేపట్టిన జగనన్న గృహ నిర్మాణాల్లో అవినీతి జరిగిందని కొన్ని రోజుల క్రితం పత్రికల్లో వార్తా కథనాలు వెలవడంతో జిల్లా అధికారుల ఆదేశానుసారం హౌసింగ్ డిఇ గురు ప్రసాద్ ప్రసాద్ సోమవారం విచారణ చేశారు. విచారణ నామమాత్రంగా చేశారని పలువురు విమర్శిస్తున్నారు. విచారణకు వచ్చే ముందుగా సంబంధిత శాఖ అధికారులు లబ్ధిదారులకు తెలియపరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాంటి సమాచారం తెలపకుండా ఎంపీడీవో కార్యాలయం జగనన్న కాలనీ. 1లో మాత్రమే అమ్మ మాత్రమే నలుగురిని విచారించి వెళ్లారని విమర్శలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు ఇల్లు మంజూరైన ప్రతి లబ్ధిదారు నుండి సమాచారాన్ని సేకరించాలని ఆదేశాలు ఉన్న అలాంటివి పాటించకుండా, వర్షం వస్తుందని నెపంతో వెళ్లారని ప్రజలు వాపోతున్నారు. ఎలాగైనా సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతున్నారు,

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో పంచాయితీలకు మహర్దశ - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు మహార్దశ పట్టనున్నట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు వేంపల్లి లో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న డబల్ ఇంజన్ సర్కార్లో 15వ ఆర్థిక సంఘం సిఫారసు మేరకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ నుండి ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ స్థానిక సంస్థలకు 988.77 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. నేటి నుండి 20వ తారీకు వరకు సాగే పల్లె పండుగ పేరుతో గ్రామీణ పంచాయతీలలో ఉన్న అభివృద్ధి పనులకు ఈ నిధులతో శంకుస్థాపన చేస్తారని అన్నారు. రాష్ట్రంలో 3000 కిలోమీటర్ల సిమెంటు రోడ్ల నిర్మాణం, 500 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణం, 8 లక్షల కుటుంబాలకు వంద రోజుల పని, 25 వేల గోకులాలు, పదివేల ఎకరాల్లో నీటి సంరక్షణ ట్రెంచులు నిర్మిస్తారని తెలిపారు. గ్రామ రాజ్యంతోనే రామ రాజ్యం నిర్మాణం అవుతుందని చెప్పిన గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని చెప్పారు.

# మద్యం దుకాణం లో చోరీ కేసులో మరో నిందితుడు అరెస్ట్

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని కదిరి రోడ్డులో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణంలో ఆగస్ట్ 13వ న జరిగిన దొంగతనం కేసులో మరో నిందితుడిని అరెస్టు చేసినట్లు అర్బన్ సీఐ జీవన్ గంగానాథ్ బాబు తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మద్యం దుకాణంలో చోరీ కేసులో గత నెలలో సురేష్ కుమార్ అనే నిందితుడిని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు .అలాగే పరారీలో ఉన్న మరో నిందితుడు అలెగ్జాండర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద సంచరిస్తూ ఉండగా ఎస్సై నారాయణ సిబ్బందితో కలిసి అరెస్ట్ చేసి నిందితుడు వద్ద నుంచి లక్ష రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, కానిస్టేబుల్ రామ్ రమేష్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ లో ఆకలి కేకలా?- ఇది దేశానికే సిగ్గుచేటు - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

ప్రజాభూమి, కడప



వికసిత భారత్ లో ఆకలి కేకలా? అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన వేంపల్లె విలేకరులతో మాట్లాడుతూ ఒకవైపు ప్రధాని మోడీ వికసిత భారత్ అంటే మరోవైపు దేశంలో ఆకలి కేకలు వినిపించడం దురదృష్టకరమన్నారు. 2024 ఆకలి సూచీలో మొత్తం 127 దేశాల్లో భారత్ 105వ స్థానంలో ఉందన్నారు. దేశ పొరుగున ఉన్న బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక మనకంటే మెరుగైన స్థానంలో ఉన్నాయన్నారు. దేశంలో 13.7 శాతం మంది పోషకాహార లోపంతో ఉన్నారన్నారు. ఇది దేశానికే సిగ్గుచేటు అని తులసిరెడ్డి ఆవేదన చెందారు. వట్టి మాటలు కట్టిపెట్టి గట్టి మేల్ తలపెట్టవోయ్, గురజాడ సూక్తితో స్ఫూర్తిని పొంది దేశంలో ఆకలి కేకలు వినపడకుండా, పోషకాహార లోపం లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ సూచిస్తోందన్నారు.


**విత్తన కొరత లేకుండా చూడాలి..** రాష్ట్ర ప్రభుత్వం విత్తన సరఫరా దారులకు పాత బకాయిలు వెంటనే చెల్లించాలని, రబీలో బుడ్డశెనిగ విత్తనాల కొరత లేకుండా చూడాలని తులసిరెడ్డి కోరారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో బుడ్డశెనిగ ప్రధాన పంట.. ఇప్పటికే రబీ సీజన్ ప్రారంభమైందని, విత్తనాల కొరత తీవ్రంగా ఉందన్నారు. ఒక్క కడప జిల్లాలోనే 82261 హెక్టార్లలో(రబీ సీజన్) బుడ్డశెనిగ వేస్తారన్నారు.


# పేదల ఆకలి బాధలు తీర్చండి -మృత్యువును సైతం జయించండి

## అనాధలను ఆపదలో ఉన్న వారిని ఆదరించండి

## జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ మదరసా నిర్వాహకులు ఆయుర్వేద వైద్యులు క్వారీ అబ్దుల్ సుహాన్

ప్రజా భూమి ఒంటిమిట్ట:





నిరుపేదలను,అభాగ్యులను, అనారోగ్యవంతులను, అక్కునకు చేర్చుకొని వారి ఆకలిని తీర్చి ఆదరించాలని దానధర్మాలు చేయడం వల్ల మృత్యువును సైతం జయించే శక్తి ఆ భగవంతుడు అల్లాహ్ ప్రసాదిస్తాడని కష్టాలు దరి చేరవని ప్రమాదాల భారీ నుండి బయటపడతారని ఆ భగవంతుని కృపకు పాత్రులు అవుతారని జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ మధురస నిర్వాహకులు ఆయుర్వేద వైద్యులు డాక్టర్ క్వారీ అబ్దుల్ సుభాన్ అన్నారు, ప్రతినెల రెండవ శనివారం ప్రభుత్వం ద్వారా ఎటువంటి లబ్ధి పొందని నిరుపేదలు, అభాగ్యులు, పేదలు, అనాథలకు, మసీదులలో పనిచేసే ఇమామ్,మోజోన్లకు, పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో (అల్లా) భగవంతునిపై నమ్మకం ఉంచి పేదలకు దానం చేయడం ఆపదలో ఉన్న ఉన్నవారికి, ఆకలి గొన్నవారికి ఆహార అందించడం వల్ల ఆ భగవంతుని దయ కలిగి మృత్యువును సైతం జయించే శక్తిని అల్లా సంపాదిస్తారని ఆయుష్షు పెరిగి జీవిస్తారని దానధర్మాలు చేయడం ప్రతి ఒక్కరి జీవితంలో అలవాటు చేసుకోవాలని పేదలకు సాయం చేయడం వల్ల ఆస్తులు (ధన ధాన్యాలు) తరగవు అని ఆయన అన్నారు, అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉచితంగా ఆయుర్వేద మందులను అందజేశారు, ప్రధానంగా యువతి, యువకులు చెడు వ్యసనాలకు దూరం కావాలంటే చిన్ననాటి నుండే భగవంతుని ధ్యానం చేయడాన్ని తల్లిదండ్రులు విధిగా నేర్పించాలని అన్నారు, విద్యతో పాటు గురువులు పెద్దలపట్ల గౌరవంగా మెలగడం అలవాటు చేయాలని వికలాంగులను, వృద్ధులను, అనారోగ్యవంతులకు సహాయపడే విధంగా ఉండాలని ఆయన అన్నారు, గత 30 సంవత్సరాలుగా తమ మద్రాసాలో అనాధ బాల బాలికలకు ఆదరించి విద్యతో పాటు సత్ప్రవర్తన కలిగేలా విద్యను అభ్యసించి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచామని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట, సిద్ధవటం, నందలూరు, మండలంలోని ఇమాములు మౌజన్లు మత గురువులు ఉపాధ్యాయులు షుగర్ మియా, పాల్గొన్నారు.

# ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వంలో పంచాయితీలకు మహర్దశ

## ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు , రాష్ట్ర కాపు నాయకుడు తుమ్మలకుంట ఈశ్వరయ్య

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఆంధ్ర రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరిపాలనలో పంచాయతీలకు మహార్దశ పట్టనున్నట్లు ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలకుంట ఈశ్వరయ్యఅన్నారు. ఈ మేరక ఒంటిమిట్టలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీలను గాలికి వదిలేసి వాటి అభివృద్ధిని ఏనాడు పట్టించుకోలేదని అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న డబల్ ఇంజన్ సర్కార్లో 15వ ఆర్థిక సంఘం సిఫారసు మేరకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ నుండి ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ స్థానిక సంస్థలకు 988.77 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. నేటి నుండి 20వ తారీకు వరకు సాగే పల్లె పండుగ పేరుతో గ్రామీణ పంచాయతీలలో ఉన్న అభివృద్ధి పనులకు ఈ నిధులతో శంకుస్థాపన చేస్తారని అన్నారు. రాష్ట్రంలో 3000 కిలోమీటర్ల సిమెంటు రోడ్ల నిర్మాణం, 500 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణం,8 లక్షల కుటుంబాలకు వంద రోజుల పని, 25 వేల గోకులాలు పదివేల ఎకరాల్లో నీటి సంరక్షణ ట్రెంచులు నిర్మిస్తారని తెలిపారు.గ్రామ రాజ్యంతోనే రామ రాజ్యం నిర్మాణం అవుతుందని చెప్పిన గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని చెప్పారు


# రెండు కిలోమీటర్ల దూరం మద్యం షాపులు ఏర్పాటు చేయాలి

## ఒంటిమిట్ట స్టేట్ స్టేట్ టెంపుల్ భక్తుల మనోభావాలు దెబ్బతింటాయి

## ఈ ప్రాంతంలో మద్యం షాప్ ఏర్పాటు చేస్తే సహించం

## తెలుగుదేశం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు

ప్రజా భూమి ఒంటిమిట్ట:


కొత్తపల్లి. బొబ్బిలి రాయుడు
టి.డి.పి.మండల ప్రధాన కార్యదర్శి
యూనిట్ ఇంఛార్జ్

ఒంటిమిట్ట రెండవ అయోధ్యగా విరాజుల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయం నందు ప్రభుత్వ ఆధ్వర్యంలో స్వామివారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా ప్రభుత్వ లాంఛనాలతో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఒంటిమిట్ట , టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు అన్నారు. వారు సోమవారం ఒంటిమిట్టలో మాట్లాడుతూ రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయమునకు తెలుగు రాష్ట్రాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో వస్తూ ఉంటారని అన్నారు. ఒంటిమిట్ట కోదండ రామాలయము తిరుపతి తిరుమల దేవస్థానం ఆధీనంలోనికి చేరినప్పటి నుండి స్వామి వారి హుండీ ఆదాయము కూడా విపరీతంగా పెరుగుతుందని అన్నారు. ఏకశిలపై వెలసిన సీతారామలక్ష్మణ మూర్తులను దర్శించుకోవడానికి మహిళలు ఎక్కువగా వస్తూ ఉంటారని, ఈ నేపథ్యంలో ఒంటిమిట్ట కోదండ రాముని ఆలయానికి రెండు కిలోమీటర్ల దూరం తరువాత నూతనంగా ఏర్పాటు చేస్తున్న బ్రాందీ షాపులను ఏర్పాటు చేయాలని వారు కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, దేవాదాయశాఖ మంత్రి కి రిప్రజెంటేషన్ పంపించినట్లు వారు తెలిపారు. ఆలయానికి సమీపన పాఠశాలలో, ప్రభుత్వ కళాశాల కూడా ఉందని తెలిపారు. కడప చెన్నై ప్రధాన రహదారిపై కోదండ రామాలయం ఉండడంవల్ల అటు స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులతోనూ, హైవే కావడం వల్ల ప్రయాణించే వాహనాలతోనూ మందుబాబులతో ఆటంకం ఏర్పడే అవకాశం ఉందనిఅన్నారు. అధికారులు స్పందించి కోదండ రామాలయమునకు రెండు కిలో మీటర్ల దూరంలో బ్రాందీ షాపులను ఏర్పాటు చేయాలని వారు కోరారు.

# పల్లె పండుగ.. ప్రగతికి అండగా

## సీసీ రోడ్డు పనిని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

ప్రజభూమి పులివెందుల టౌన్




గ్రామాల అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండుగ కార్యక్రమం కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో మొదలయ్యాయని మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా పులివెందుల మండలానికి 63 లక్షల రూపాయలు నిధులను విడుదల చేయగా మండలం పరిధిలోని ఎర్రిపల్లె గ్రామానికి సిసి రోడ్డు వేసేందుకు ప్రభుత్వం 5,20,000 రూపాయలనిధులతో సిసి రోడ్డు పనికి భూమిపూజ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, సింహాద్రిపురం మండలం ఇంచార్జ్ మారెడ్డి జోగిరెడ్డి, మాజీ పట్టణధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి, భూమి పూజకార్యక్రమాన్నినిర్వహించి పని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిన పంచాయతీల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించి, అభివృద్ధి పనులకు అంచనా వేసి వెంటనే నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 4,500 కోట్ల నిధులతో చేపట్టబోతున్న పనులు 8 లక్షల కుటుంబాలకు వందరోజుల పని మూడు వేల కిలోమీటర్ల మేర సిసి రోడ్లు నిర్మాణం, 500 కిలోమీటర్ల మేర బీటీ రోడ్ల నిర్మాణం పనులు మొదలయ్యే అన్నారు. ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. దీపావళికి దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసేందుకు అన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నరాల ఆదిలక్షుమ్మ నేత్రదానం

ప్రజభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్ లోని కోతి సమాధి సమీపంలోని నరాల ఆదిలక్షుమ్మ (83 సంవత్సరాలు) సోమవారం మరణించడం తో ఆమె కుమారుడు హేమ శిఖరాల రెడ్డి,కోడలు అరుణ దేవి, కుమార్తె లు జయలక్షుమ్మ, లక్ష్మీదేవి, పద్మావతి, తులశమ్మ, అల్లుళ్ళు వెంకట రెడ్డి, రామ పుల్లారెడ్డి, రామ సుబ్బారెడ్డి, రామశేఖర్ రెడ్డి లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన టెక్నీషియన్ హరీష్ తో మృతురాలి ఇంటికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్టు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన నేత్రదానం పై అవగాహన కలిగి 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చి అంధరహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోనివ్వకుండా దానం చేసేందుకు ప్రతి కుటుంబం అంగీకారం తెలిపి, చూపు కోల్పోయిన అంధులకు చూపు ఇచ్చి ఈ ప్రపంచాన్ని చూడటం ద్వారా మరణించిన తరువాత కూడా ఈ లోకాన్ని చూసే పుణ్యకార్యమైన ఈ నేత్రదాన కార్యక్రమం ప్రతి కుటుంబం ఒక సంప్రదాయంగా అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# ఉరుసు ఉత్సవాలను విజయవంతం చేయండి

## - దర్గా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పిలుపు

ప్రజాభూమి, హిందూపురంటౌన్



హిందూపురం పట్టణ సమీపంలో ఉన్న లేపాక్షి మండలం నాగేపల్లి వద్ద వెలసిన హజరత్ పీర్ భక్తర్ వలి ఉరుసు మహోత్సవం మంగళవారం నుండి మూడు రోజుల పాటు జరుగుతాయని, కుల మతాలకు అతీతంగా జరిగే ఈ ఉత్సవాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని దర్గా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మక్తియర్, శ్రీనివాస్ రెడ్డిలు పిలుపునిచ్చారు. ఉత్సవంలో భాగంగా సోమవారం పట్టణ ప్రముఖులతో పాటు అధికారులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగేపల్లి వద్ద వెలసిన హజరత్ పీర్ భక్తార్ వలి ఉరుసు ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి నూరని సందల్ కార్యక్రమం ఉంటుందన్నారు. బుధవారం గంధోత్సవాన్ని పురస్కరించుకుని దర్గా ఆవరణంలో జాతీయ సమైక్యత సదస్సును నిర్వహించి పలువురికి శాంతి సేవా పురస్కారాలను అందిస్తున్నామన్నారు. అనంతరం రాత్రి పది గంటలకు స్వామివారి గంధోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. గురువారం రాత్రి ఖవ్వాలి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఈ ప్రాంత ప్రజలతో పాటు కర్ణాటక, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులందరికీ అవసరమైన ఏర్పాట్లను చేశామన్నారు. కుల మతాలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులతో పాటు అహలే సున్నతుల్ జమాత్ అధ్యక్షులు మహబూబ్ దౌలా, ముస్లిం నగర, అఖిలభారత ఫ్రీడమ్ ఫైటర్ షాహి టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# తిమ్మగానిపల్లిలో సీసీ రోడ్ నిర్మాణానికి భూమి పూజ

ప్రజా భూమి, లేపాక్షి



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమం లేపాక్షి మండలంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా లేపాక్షి మండల పరిధిలోని తిమ్మగాని పల్లి గ్రామంలో 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ సిద్ధార్థ, ఏపీడి శివానంద నాయక్ లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే మండల పరిధిలోని తిమ్మగానిపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహమూర్తి, ఏపీఓ మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివప్ప, నాయకులు అస్మత్తప్ప, నంజుండప్ప, సిద్ధ లింగప్ప లతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

## వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్

ప్రజా భూమి, లేపాక్షి



మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామంలో రెండు మృతుల కుటుంబాలకు లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండల చైర్మన్ రమానందన్ సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. రెండు రోజుల క్రితం ఇవాళ సముద్రం గ్రామానికి చెందిన ఎరుకల బాబు గుండెపోటుతో మృతి చెందారు. బాబు మరణ వార్త తెలుసుకున్న చైర్మన్ రమానందన్ అతని కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలను అందజేశారు. మృతుడికి ఇద్దరు భార్యలతో పాటు నలుగురు పిల్లలు ఉన్నారు. అదే విధంగా చోళ సముద్రం గ్రామ ఎస్సీ కాలనీలో హరిజన రామాంజనేయ అనే వ్యక్తి కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. చైర్మన్ వారి ఇంటికి వెళ్లి 5 వేల రూపాయలను మృతుడి భార్య అనితకు అందజేశారు. ఈ సందర్భంగా%జూ% రమానందన్ మాట్లాడుతూ, పెద్దది కోల్పోయిన కుటుంబాలకు తన వంతు ఆర్థిక సహకారం అందజేస్తామన్నారు. అదేవిధంగా ధార్మిక కార్యక్రమాలకు ఆలయాల అభివృద్ధికి ఆలయాల పునర్నిర్మానాలకు తన వంతు ఆర్థిక సహకారం అందచేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే చోళ సముద్రంలో రెండు కుటుంబాలకు తన వంతు ఆర్థిక సహకారాన్ని అందజేశానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జయచంద్ర, దుర్గా నాని, చెన్న కృష్ణ, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గొంగటి పల్లి ముత్యాలమ్మ హుండీ లెక్కింపు.

ప్రజాభూమి, లేపాక్షి:



మండల పరిధిలోని గొంగటి పల్లి గ్రామంలో వెలసిన ముత్యాలమ్మ దేవాలయంలో సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా 1,00,242 రూపాయలు హుండీ ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇటీవల కాలంలో గొంగటిపల్లి ముత్యాలమ్మ ఆలయానికి భక్తుల సంఖ్య పెరిగిందని వారు తెలిపారు. అందులో భాగంగానే హుండీ ఆదాయం కూడా పెరిగినట్లు వారు పేర్కొన్నారు. హుండీ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి వెచ్చించడం జరుగుతుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. హుండీ లెక్కింపులో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నేడు" కొన్ని చీకట్లూ... ఓ వెలుతురు"

## కథా సంపుటి ఆవిష్కరణ

ప్రజాభూమి, హిందూపురంటౌన్

హిందూపురం ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.ప్రగతి రచించిన కథాసంపుటి 'కొన్ని చీకట్లూ..ఓ వెలుతురు" ఆవిష్కరణ కార్యక్రమం ఈ నెల 15 వ తేదీ మంగళవారం కళాశాలలో నిర్వహిస్తున్నట్లు సాహితీస్రవంతి సత్యసాయి జిల్లా కన్వీనర్ హరి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రగతి తెలిపారు. సాహితీ స్రవంతి, మహిళా కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో యోగివేమన విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ ఎం.ఎం. వినోదిని పుస్తకావిష్కరణ చే స్తారన్నారు. సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ వేంపల్లి షరీఫ్ పుస్తక సమీక్ష చేస్తారని వారు తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశులు అధ్యక్షతన జరిగే ఈ ఆవిష్కరణ సభలో ఇంకా పుస్తక ప్రచురణకర్త, ఛాయ బాధ్యులు అరుణాంక్ లత, ప్రముఖ మాండలిక రచయిత సడ్లపల్లె చిదంబర రెడ్డి, అభ్యుదయ రచయితల సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు సిద్దగిరి శ్రీనివాస్, వర్ధమాన రచయిత్రి చిలుకూరి దీవెన త దితరులు పాల్గొంటారని వారు తెలిపారు. రచయితలు, సాహిత్యాభిమానులు ఈ ఆవిష్కరణ సభలో పాల్గొని జయప్రదం చేయలని వారు కోరారు.

# ఫలించిన పోలీసుల శ్రమ

## -అదుపులో సామూహిక అత్యాచార నిందితులు

ప్రజాభూమి, హిందూపురంటౌన్

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన అత్తా కోడలిపై సామూహిక అత్యాచారం ఉదంతంలో నలుగురు నిందితులను శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. పండుగ పూట ఆనందంగా గడపాల్సిన ఇంట మగవారిని మారణాయుధాలతో బెదిరించి, అత్తా కోడలిపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టిన ఘటన హిందూపురం నియోజకవ ర్గంలోని చిలమత్తూరు మండలంలో వెలుగు చూసింది. తెలతెలవారుతుండగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనతో అందరూ దిగ్భ్రాంతి కి గురయ్యారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలంగా మారడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర హెరీంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా మంత్రి సవిత, హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె పార్థసారథి, స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణలు సీరియస్ గా తీసుకున్నారు. దీంతో శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న సంఘటనను సవాల్ గా తీసుకొని, ఆమె స్వయంగా స్థలాన్ని పరిశీలన చేయడంతో పాటు ప్రత్యేక బృందాలను రంగంలోకి దిం పారు. ఘటన జరిగి 24 గంటలు గడవకనే నిందితులను గుర్తించారు. మొత్తం ఐదుగురు నిందితులు ఘటనలో పాల్గొన్నట్లు భావి స్తున్నప్పటికి ఇందులో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వారిలో ముగ్గురు మైనర్లు ఉన్నట్లు అత్యంత సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తోంది. అదుపులోకి తీసుకున్న నిందితులను తమదైన శైలిలో విచారించిన పోలీసులు కీలక సమాచారం రాబట్టినట్లు సమాచారం. పట్టుబడిన నిందితులు హిందూపురానికి చెందిన వారు కాగా, వారంతా గంజాయి బ్యాచ్ గా భావిస్తున్నారు. వీరంతా అనేక కేసుల్లో నిందితులుగా ఉండి, జైళ్లకు కూడా వెళ్ళొచ్చారని పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి సవాల్ గా తీసుకొని నిందితులను 24 గంటల్లోనే గుర్తించి పట్టుకున్న ఎస్పీ రత్న, ప్రత్యేక బృందం కృషిని అందరూ అభినందిస్తున్నారు. కాగా సంఘటన అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను రాష్ట్ర మంత్రి సవిత, ఎంపీ బీకే పార్థసారథి పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం బాధితులకు అండగా ఉండడంతో పాటు నిందితులను కఠినంగా శిక్షించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పల్లె పండుగ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

ప్రజాభూమి,మడకశిర:

మడకశిర మండలం గౌడనహల్లి గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పల్లె పండుగ' కార్యక్రమాన్ని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమాల తిప్పేస్వామి ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు.ముందుగా వాల్మీకి కనకదాసు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం గౌడనహల్లి గ్రామపంచాయతీలో రూ. 20 లక్షలతో మంజూరైన అభివృద్ధి పనులకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్ర వ్యాప్తంగా 13,324 గ్రామాల్లో ఒకేసారి పల్లె పండుగ వారోత్సవాలు అయ్యాయి. పల్లె పండుగలో భాగంగా దాదాపు రూ.4,500 కోట్ల వ్యయంతో 30 వేల పనులను చేపట్టింది ప్రభుత్వం.. 3 వేల కిలో మీటర్ల మేర సీసీ రోడ్లు, 500 కిలో మీటర్ల తారు రోడ్లు, వ్యవ సాయ



కుంటలు, పశువుల శాలలు, ఇంకుడు గుంతల నిర్మాణాల వంటి పనులు చేపట్టబోతోంది కూటమి సర్కార్.మొత్తంగా ఇవాళ్టి నుంచి ఈ నెల 20వ తేదీ వరకు 'పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాల' పేరుతో అభివృద్ధి కార్యక్రమాలు మడకశిర నియోజక వర్గంలో అన్ని గ్రామాలలో నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం మడకశిర పట్టణంలో అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మాట్లా డుతూ..రాష్ట్రంలో కేవలం 5 రూపాయలకే పేదవాడి



కడుపు నింపడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు (కూటమి సర్కార్) ఆదేశాలతో ప్రారంభించామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిట్టిగా వక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప,మడకశిర మండలాల కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జిలు,రాష్ట్ర కమిటీ నాయకులు,కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు,మాజీ మున్సిపల్ చైర్మెన్ లు, మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్,మాజీ జడ్పీటీసీలు, పాల్గొన్నారు.

# "పిజిఆర్ఎస్" అర్జీలకు నాణ్యమైన పరిష్కారం

**- భారీ వర్షాల నేపథ్యంలో జాగ్రత్త చర్యలు తీసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.**

ప్రజాభూమి బ్యూరో

స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిపిఎం ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజల నుంచి 253 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా సకాలంలో అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశిం చారు. జిల్లాలోని ప్రతి కార్యాలయంలోనూ జనరేటర్ బ్యాకప్ ఏర్పాటు చేయాలని, అన్ని తహసిల్దార్, ఎంపీ డీవో, ఆర్డీఓ కార్యాలయాల్లో, కలెక్టరేట్లో బ్యాకప్ జనరేటర్ ఉండాలని, అందుకోసం ఒక ఇన్చార్జిని నియ మించాలని, ఈ ప్రక్రియ వెంటనే పూర్తి కావాలన్నారు. భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలో ఈనెల 16, 17వ తేదీలలో అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు,



హాస్టల్స్ లకు సెలవు ప్రకటించడం చేశామని, సైక్లోన్ ప్రభావం లేకపోతే రీ కాల్ చేస్తామన్నారు. కలెక్టరేట్లో, అన్ని మండల కేంద్రాలలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని, వర్షాల నేపథ్యంలో ఏ సమస్య వచ్చినా తెలిపేందుకు కంట్రోల్ రూమ్ ల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈనెల 16, 17వ తేదీలలో పల్లె పండుగ కార్యక్రమం ఏర్పాటు చేసుకుని ఉంటే వాటిని ప్రజాప్రతినిధులతో మాట్లాడి తదుపరి తేదీలకు మార్చుకోవాలన్నారు. జిల్లాలో ప్రమాదకర స్థితిలో ఉన్న బ్రిడ్జిలను గుర్తించాలన్నారు. కార్పొరేషన్ లో గుర్తించిన లోతట్టు ప్రాంతాలను తనిఖీ చేయాలన్నారు. గొర్రెలు, మేకలు, పశువులకు సంబంధించి జరగకుండా చర్యలు తీసుకోవాలని, వర్షాల నేపథ్యంలో ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, వాటిని ఎలా కాపాడు కోవాలి అనే విషయమై ప్రజలకు తెలియజేయాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను తహసిల్దార్, మైనర్ ఇరిగేషన్ అధికారులు తనిఖీలు చేయాలని, ట్యాంకుల వద్ద విఆర్వో, వీఆర్ఏలను నియమించాలన్నారు. వర్షాల గురించి గ్రామాలలో టాంటాం వేయించాలని, రోజుకు ఐదు సార్లు లౌడ్ స్పీకర్ ద్వారా ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలన్నారు. ఈనెల 16, 17వ తేదీలలో ప్రజలు ఎవరు ఇంటి నుంచి బయటకు రాకుండా ఉండాలని తెలపాలన్నారు. మండలాలలో వర్షాల వల్ల ప్రభావితం అయ్యే ప్రమాదకర ప్రాంతాలను గుర్తించాలన్నారు. రిజర్వాయర్లలో నీటిమట్టం ఎప్పటి కప్పుడు తనిఖీ చేయాలని, ఇందుకోసం అవసరమైన సిబ్బందిని నియమించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ ఏర్పాటు చేయాలని డ్వామా పిడిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, సిపిఓ అశోక్ కుమార్, ఎల్డిఎం నర్సింగరావు, డిపిఓ నాగరాజునాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర రావు, సమగ్ర శిక్ష ఎపిసి నాగరాజు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, హౌసింగ్ పిడి శైలజ, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, డిటిసి వీర్రాజు, సర్వే ఏడి రూప్ల నాయక్, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్.ఆదోని, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అసలే నీటి సమస్య...!!

## -ఆపై లీకేజీలు - చోద్యం చూస్తున్న ఎమ్యూనిటీ కార్యదర్శులు

ప్రజాభూమి,హిందూపురం టౌన్





హిందూపురం పట్టణంలో గత రెండు నెలలుగా తీవ్ర నీటి సమస్య నెలకొంది. గొల్లపల్లి తాగునీటి పథకానికి సంబంధించి ఏర్పాటు చేసిన మూడు మోటార్లలో ప్రస్తుతం ఒకే ఒక మోటారు పని చేస్తుండడంతో నీటిసమస్య జఠిలమైంది. దీంతో పది రోజులకు ఒకసారి మాత్రమే పట్టణంలోని కాలనీలకు నీటి సరఫరా చేస్తున్నారు. అరకొర గా వస్తున్న నీటిని వృథా చేయకుండా ప్రజలకు అందించాల్సిన అధికారులు లీకేజీల రూపంలో నీరు వృథా అవుతున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. పట్టణంలోని త్యాగరాజ నగర్, బ్యాంకు కాలనీ, సడ్లపల్లి తదితర ప్రాంతాల్లో నీరు లీకేజీకి గురై వృథా అవుతోంది. నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు లీకేజీలను అరికట్టి నీరు వృథా కాకుండా ఉపయోగపడేలా చూడాల్సిన ఎమ్యూనిటీ కార్యదర్శులు అటువైపు కన్నెత్తి చూడాలని లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు లీకేజీలకు మరమ్మత్తులు చేయించలేదని ఆయా కాలనీల మహిళలు పేర్కొంటున్నారు. దీనికి తోడు పలు ప్రాంతాల్లో ఉన్న నీటి ట్యాంకులు నిండి నీరు వృథా అవుతున్నా వాటర్ మెన్లు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పలు ప్రాంతాల్లో చేసేది లేక లీకేజీకి గురవుతున్న నీటిని తోడుకుంటున్నట్లు మహిళలు వాపోతున్నారు. లీకేజీలను అరికట్టకపోవడంతో నీరు వదిలిన సమయంలో పూర్తిస్థాయిలో పైపైన్ల ద్వారా నీరు రావడంలేదని గృహ వినియోగదారులు పేర్కొంటున్నారు. వదిలిన నీరు మొత్తం లీకేజీల రూపంలో వృథా అవుతుంటే ఇక పైప్ లైన్లు గుండా మీరు ఎలా వస్తాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ఎమ్యూనిటీ కార్యదర్శులకు సంబంధించి జాబ్ చార్ట్ ను విడుదల చేసి మార్గదర్శకాలకు అనుగుణంగా తప్పనిసరిగా విధులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రజలకు మెరుగైన నీటి సరఫరా అందేలా చూడాల్సిన బాధ్యత ఆయా వార్డు ఎమ్యూనిటీ కార్యదర్శుల మీద ఉంది. అయితే ఆయా వార్డు ఎమ్యూనిటీ కార్యదర్శులు మాత్రం సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. నీరు వృథా అవుతున్నా లీకేజీలను అరికట్టడంలో కార్యదర్శులు విఫలమైనట్లు స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికే తీవ్రమైన నీటి సమస్యతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా ఎమ్యూనిటీ కార్యదర్శుల వైఖరి కారణంగా అరకొరగా శవస్తున్న నీరు కూడా ఇలా వృథా అవుతుండడం పట్ల మహిళలు తీవ్ర విస్మయానికి గురవుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు దృష్టి సారించి లీకేజీలకు మరమ్మత్తులు చేయించి నీరు వృథా కాకుండా చూడాలని ఆయా కాలనీల మహిళలు కోరుతున్నారు.

# పూడికతీత తొలగింపు పనులు వేగవంతంగా పూర్తి చేయండి

## నగర మేయర్ మహమ్మద్ వసీం

ప్రజాభూమి, అనంతపురము

వర్షాల నేపథ్యంలో పూడికతీత తొలగింపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు.నగరంలోని శాంతి నర్సింగ్ హోమ్ , సోమనాథ్ నగర్, రజక్ నగర్, సాయి నగర్, అశోక్ నగర్ ప్రాంతాల్లో జరుగుతున్న పూడికతీత పనులను మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయ భాస్కర్ రెడ్డి లతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ, తుఫాన్ ప్రభావంతో 2, 3 రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నగరంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని వంకలు, కాలువలలో పూడికతీత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వంక పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అవసరమైతే ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సైపుల్లా బేగ్,రహంతుల్లా, ఈఈ



లు షాకిర్ హుస్సేన్, రాధాకృష్ణ, వైసీపీ నాయకులు రామచంద్ర, అరవింద్, రమేష్ తో పాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677